01ATP10F_01ATP10F.qxd 10-06-2025 PM 11:42 Page 1






అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

బుధవారం 11 జూన్ 2025 పేజీలు : 04




బాలయ్యకు శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

## బాలయ్యకు జ్ఞాపిక అందించిన నాయకులు

**హిందూపురం జూన్ 10 ప్రభాతవార్త**

స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ జన్మదినం సందర్భంగా హిందూపురం నుంచి హైదరాబాద్ వెళ్లి నాయకులు స్వయంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు డాక్టర్ సురేంద్ర, శ్రీనివాసరావుతో పాటు పార్టీ జిల్లా అధ్యక్షులు వడ్డే అంజనప్ప, మండల కన్వీనర్ హెచ్ ఎన్ రాము, భాస్కర్, శ్రీదేవి మొదలగువారు పూల బొకేలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.



జ్ఞాపికను అందిస్తున్న నాయకులు

## జగన్ జైలుకెళ్లే సమయం దగ్గరలో ఉంది

- చట్టం తనపని తాను చేసుకుపోతుంది
- వచ్చే 20 ఏళ్ళు కూటమిదే అధికారం

**గుంతకల్లు, జూన్ 10 ప్రభాతవార్త**

మాజీ ముఖ్యమంత్రి, వైకాపా అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరో మూడు నాలుగు నెలల్లో జైలుకెళ్లే పరిస్థితి దగ్గరలో వుందని గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సోదరుడు గుమ్మనూరు నారాయణస్వామి సంచలన వ్యాఖ్యలు చేశారు. మంగళవారం పట్టణంలోని పరిటాల రవి కళ్యాణ మండపంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. చట్టం తనపని తాను చేసుకుపోతుందన్నారు. జగన్‌పై వున్న కేసులను బట్టి చూస్తే ఆయనకు ఏడు నుండి పదేళ్ల జైలు శిక్షపడే పరిస్థితి వుందన్నారు. రాబోయే 20 ఏళ్ల కూటమిదే అధికారమని జోస్యం చెప్పారు. సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా ఈనెల 12న తల్లికి వందనం అమలు చేయబోతున్నామన్నారు. 20న ఎన్టీఆర్ రైతు భరోసా ద్వారా రైతుల ఖాతాల్లో నేరుగా 7 వేలు జమ చేయబోతున్నట్లు తెలిపారు. ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కార్యకర్తలు విఫలమవుతున్నారని రాబోయే రోజుల్లో నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాల్సిన అవసరం వుందన్నారు. కరుడుగట్టిన కార్యకర్తలు టిడిపి సొంతమని, తాను ఎన్నికల సందర్భంగా ప్రత్యక్షంగా చూశానని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షులు బండారు ఆనంద్, నాయకులు తలారి మస్తానప్ప, ఆమ్లెట్ మస్తాన్‌యాదవ్, మాజీ కౌన్సిలర్ అంజి, గుమ్మనూరు వెంకటేష్, పాల మల్లికార్జున, ముస్లిం మైనార్టీ నాయకులు ఫజులు, గుజరి మహమ్మద్‌ఖాజా, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సోదరుడు గుమ్మనూరు నారాయణస్వామి

### మొదటి వార్షికోత్సవ ర్యాలీని విజయవంతం చేయండి :

కూటమి ప్రభుత్వం ఏర్పడి ఈనెల 12 నాటికి మొదటి ఏడాది పూర్తి అవుతున్న సందర్భంగా తలపెట్టిన విజయోత్సవ ర్యాలీని విజయవంతం చేయాలని గుమ్మనూరు నారాయణస్వామి పిలుపునిచ్చారు. ఉదయం 10 గంటలకు మస్తానప్పస్వామి దర్గా నుండి ఆరంభమై ఎన్టీఆర్ విగ్రహం వరకు భారీ ర్యాలీని నిర్వహించనున్నట్లు తెలిపారు. ర్యాలీలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొనాలని ఆయన కోరారు.

### మైనర్ బాలికపై అత్యాచారం కేసులో

## మరో ఏడుగురు నిందితులు రిమాండ్‌కు తరలింపు




వివరాలు వెల్లడిస్తున్న జిల్లా ఎస్పీ వి.ర త్న

**పుట్టపర్తి, జూన్ 10 , ప్రభాతవార్త**

రామగిరి మండలం, ఏడుగుర్రాలపల్లి పల్లి లో మైనర్ బాలిక పై జరిగిన అత్యాచారం కేసులో మరో ఏడు మంది నిందితులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ విరత్న తెలియజేశారు.

ఈ మేరకు మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయం లోని కాన్ఫరెన్స్ హాల్ నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ధర్మవరం డిఎస్పి హేమంత్ కుమార్ తో కలిసి వివరాలను తెలియజేశారు. సత్య సాయి జిల్లా, రామగిరి మండలం, ఏడుగుర్రాలపల్లి గ్రామంలో మైనర్ బాలిక పై జరిగిన అత్యాచారం కేసులో నిందితులను ధర్మవరం సబ్ డివిసనల్ పోలీస్ అధికారి అయిన బి.హేమంత్ కుమార్ అరెస్టు చేయడం జరిగిందన్నారు. నిందితుల వివరాలను తెలియజేస్తూ రామగిరి మండలం ఏడుగురాళ్లపల్లి గ్రామానికి చెందిన బి. నాగరాజు కుమారుడు బుడిద రాజేష్, టి ముత్యాలన్న కుమారుడు తుము హేమంత్, సి బి నారాయణ కుమారుడు చిన్న బాసి కార్తిక్, బి సల్లప్ప కుమారుడు బాసి సోనప్ప, బి నాగరాజు కుమారుడు బూడిద రాజేంద్ర, కనగానపల్లి మండలం తల్లిమడుగుల గ్రామానికి చెందిన ముత్యాలప్ప కుమారుడు అంకె ముక్తానంద అలియాస్ జుక్కు, నాతోపాటు ఏడవ నిందితుడు మైనర్ గా తెలియజేశారు. సత్య సాయి జిల్లాలో 15 ఏళ్ల బాలికపై ఈ ఏడుగురు వ్యక్తులు సంయుక్తంగా శారీరక దాడులు చేసి అత్యాచారం చేసిన ఘటనలో మైనర్ బాలిక ఫిర్యాదు మేరకు రామగిరి పోలీస్ స్టేషన్ లో క్రైమ్ నెంబర్.21/2025 అండర్ సెక్షన్ 115(2), 351(2), 96, 87, 77, 238, 308(5), 65 ఆర్/డబ్ల్యు 3(5) బి ఎం ఎస్ యాక్ట్, సెక్షన్5, 5(జె)(), 5() ఆర్/డబ్ల్యు 6 ఫోక్సో యాక్ట్-2012 మరియు సెక్షన్.3(1)(డబ్ల్యు)(), సెక్షన్.3(2)(వి) ఎస్సీ/ ఎస్టీ (పి ఓ ఏ) యాక్ట్ క్రింద-2015 మరియు సెక్షన్.66ఇ, 67, 67ఏ ఐటి యాక్ట్2000 కింద కేసు నమోదు చేసి విచారణ చేపట్టడం జరిగిందన్నారు. ఈ కేసులో పోలీసులు కఠిన చర్యలు తీసుకుని నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు తెలియజేశారు. బాధితురాలి ఫిర్యాదు ఆధారంగా పోలీసులు సమగ్ర దర్యాప్తు చేసి, ఇది వరకే కొంతమంది ముద్దాయిలను అరెస్టు చేయడం జరిగిందని, మళ్ళీ ఈ రోజు పై ముద్దాయిలను అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. ఈ కేసును నిష్పక్షపాతంగా దర్యాప్తు చేసి, పరారీలో ఉన్న నిందితులను పట్టుకునేందుకు ధర్మవరం డిఎస్పి పర్యవేక్షణలో రామగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ వి. శ్రీధర్ నేతృత్వంలోప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. ఈ బృందాలు గాలింపు చర్యలు చేపట్టి , నిందితులను గుర్తించి, అరెస్టు చేయడం జరిగిందన్నారు. మిగిలిన ముద్దాయిల అరెస్టు కోసం పలు బృందాలు గాలింపు చర్యలు చేపడుతున్నాయని, త్వరలోనే వారిని కూడా అరెస్టు చేయడం జరుగుతుందన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఎస్పీతో పాటు ధర్మవరం డిఎస్పి హేమంత్ కుమార్, ఎస్బి సిఐ బాలసుబ్రమణ్యం రెడ్డి, రామగిరి సిఐ శ్రీధర్, సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామీణ ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి

**డయాగ్నోస్టిక్ పరికరాల కొనుగోలు ద్వారా వైద్య సేవల మెరుగుదల**

**ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉంటూ సమర్థవంతంగా సేవలందించేందుకు నిరంతరం కృషి చేస్తా : మంత్రి సత్య కుమార్ యాదవ్**







పబ్లిక్ హెల్త్ యూనిట్ బ్లాక్‌ను ప్రారంభిస్తున్న మంత్రి, సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి

◄ తహసిల్దార్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మంత్రి సత్య కుమార్ యాదవ్

**తాడిమర్రి జూన్ 10 ప్రభాతవార్త**

గ్రామీణ ప్రాంతాల ప్రజల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి వారికి మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా కృషి చేస్తోందని రాష్ట్ర వైద్య విద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా మంగళవారం మండల కేంద్రంలో రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ చేతుల మీదుగా రెండు ప్రధాన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. మండల కేంద్రంలో బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్ మరియు తహసీల్దార్ కార్యాలయం నూతన భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, మండల స్థాయిలో ప్రాథమిక ఆరోగ్య సేవలను మెరుగుపరచడం. ద్వారా గ్రామీణ ప్రజలకు సమర్థవంతమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే 168 బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్లు మంజూరయ్యాయని ఇందులో భాగంగా ధర్మవరం నియోజకవర్గానికి ప్రత్యేకంగా రెండు యూనిట్లను కేటాయించడం ప్రభుత్వ బాధ్యతాయుతమైన దృక్పథానికి నిదర్శనమన్నారు. అలాగే, ప్రజలకు రెవెన్యూ సేవలు సులభంగా, వేగంగా అందించేందుకు రూ.10 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన తహసీల్దార్ కార్యాలయం ప్రారంభించబడిందని ఈ కార్యాలయం ద్వారా ప్రజల ఫిర్యాదులకు వేగవంతమైన పరిష్కారం లభిస్తుందని రెవెన్యూలో పారదర్శకత మరింత పెరుగుతుందని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వం ఆరోగ్య రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసి, ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించిందన్నారు. తెలుగుదేశం, జనసేన, బీజేపీల సహకారంతో ఏర్పడిన కూటమి ప్రభుత్వం హామీలను అమలు చేస్తూ, ప్రతి గ్రామాన్ని అభివృద్ధి మార్గంలో నడిపిస్తోందని ఇది ప్రజల ఆశీర్వాదంతోనే సాధ్యమవుతోందని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 2600 మందికి పైగా వైద్య సిబ్బందిని నియమించడం జరిగిందని త్వరలోనే మరో 8000 పోస్టులకు నోటిఫికేషన్ విడుదల కానున్నదని అన్నారు. రాష్ట్రంలోని వైద్యసంస్థల్లో ఉపయోగించే డయాగ్నోస్టిక్ సామగ్రిలో 3200 ఐటెమ్స్ అందులో 6 సిటీ స్కానర్లు కూడా ప్రభుత్వం కొనుగోలు చేసినట్లు తెలిపారు. కర్నూలులో రూ.24 కోట్ల వ్యయంతో లీనాక్స్ పరికరం సహాయంతో స్టేట్ క్యాన్సర్ సెంటర్‌ను ప్రారంభించడం ద్వారా క్యాన్సర్ చికిత్సను ప్రజలకు ఉచితంగా అందిస్తున్నట్లు వివరించారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా విలేజ్ హెల్త్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధికి 3,336 భవనాల నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని ఈ ప్రణాళికలు కేంద్ర ప్రభుత్వం సహకారంతోముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో సాగుతున్నాయని అన్నారు. తాడిమర్రి మండల అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను మంత్రి సత్య కుమార్ యాదవ్ వివరించారు. వేసవి ప్రణాళికలో భాగంగా మండలంలో 10 కొత్త బోర్లు వేసినట్లు, రూ.3 కోట్ల వ్యయంతో 87 సీసీ రోడ్ల నిర్మాణ పనులు చేపట్టినట్లు, చిత్రావతి జలాశయం ముంపు బాధితులకు రూ.9.5 కోట్లు చెల్లింపులు చేసినట్లు తెలిపారు. అలాగే శివంపల్లి మరియు పిన్నదరి గ్రామాల్లో ఆర్వోప్లాంట్లు ఏర్పాటు చేయడం, తాడిమర్రి బాలుర వసతిగృహ మరమ్మతులకు రూ.14 లక్షల నిధులు మంజూరు చేయడం జరిగిందని అన్నారు.

ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, డి.ఎం.హెచ్.ఓ ఫైరోజ్ బేగం, ఆర్డీవో మహేష్, ఎమ్మార్వో భాస్కర్ రెడ్డి, ఎంపీడీవో రంగారావు, డిప్యూటీ.డిఎంహెచ్ఓ సెల్వి సల్మాన్, డాక్టర్స్ హరిత, గోవర్ధన్ నాయుడు హెల్త్ అసిస్టెంట్ జానకిరామ్ హర్షవర్ధన్ రెడ్డి టిడిపి మండల కన్వీనర్ కూచి రామ్మోహన్. బిజెపి మండల కన్వీనర్ దేవర రామ్మోహన్. జనసేన మండల కన్వీనర్ ఎర్రమల మోహన్ గౌడ్ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు ముసుగు శ్రీనివాసులు, టిడిపి సీనియర్ నాయకులు ఆదినారాయణ చౌదరి మల్లప్ప గారి కేశవరెడ్డి బిజెపి నియోజకవర్గ కన్వీనర్ గంగులకుంట గోపాల్ రెడ్డి, అందరి మాజీ సర్పంచ్ విశ్వనాథ్ తోపాటు పెద్ద ఎత్తున అధికారులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## అధిక దిగుబడులు వచ్చేలా రైతులను ప్రోత్సహించండి

- వ్యవసాయ అధికారులు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలి
- మహిళలకు ఆగస్టు 15 నుండి ఉచిత బస్సు ప్రయాణం
- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు సవిత



రైతులకు సబ్సిడీ విత్తన వేరుశనగ కాయని పంపిణీ చేస్తున్న మంత్రి సవితమ్మ, ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, డి ఎ వో వై. వి. సుబ్బారావు తదితరులు



సమావేశంలో మట్లాడుతున్న మంత్రి సవితమ్మ

**శ్రీసత్యసాయి జిల్లా, జూన్ 10, ప్రభాతవార్త ప్రతినిధి**

ప్రభుత్వం రైతుల కొరకు ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తుందని వాటికి అనుగుణంగా వ్యవసాయ అధికారులు అధిక దిగుబడులు వచ్చేలా రైతులను పోత్సహించాలని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు సవితమ్మ పేర్కొన్నారు. మంగళవారం పెడపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఆవరణలో జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు ఖరీఫ్ సీజన్ ద్వారా సబ్సిడీ వేరుశనగ విత్తనాల పంపిణీ కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా మంత్రి సవితమ్మ, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, స్థానిక ఎన్డీఏ కూటమి నాయకులతో కలిసి పాల్గొని రైతులకు వేరుశనగ విత్తన కాయలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందన్నారు. రైతులకు అధిక దిగుబడులు వచ్చే విధంగా నాణ్యమైన విత్తనాలు, సాంకేతిక మద్దతు ప్రభుత్వం సబ్సిడీతో అందిస్తోందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే రైతులు సమయానికి సాగు పనులు ప్రారంభించాల్సిన అవసరం ఉందన్నారు. వ్యవసాయ అధికారులు రైతులకు పంట సాగు విషయంలో అవసరమైన సలహాలు, సూచనలు అందించాలని, గ్రామాల్లో రైతులకు అధికారులు అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రతి నెల వివిధ సామాజిక భద్రత పెన్షన్లు ఒకటో తేదీ ఆదివారం వస్తే ముందు రోజే పంపిణీ చేయుచున్నామని తెలిపారు, ఉమ్మడి అనంతపురం జిల్లా రైతుల కష్టాలు చూసి చంద్రబాబు నాయుడు, కృష్ణా జలాలను రాయలసీమకు అందజేసిన మహనీయుడని తెలిపారు. ఉమ్మడి అనంతపురం జిల్లా రైతులు పండించిన పండ్లు ఇతర దేశాలకు ఎగుమతి అవుతున్నాయని తెలిపారు. ఈ ఏడాది ఆగస్టు 15వ తేదీ నుండి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ పథకాలను అమలుపరుస్తున్నామన్నారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ డ్రిప్ వ్యవసాయం ద్వారా ఎస్సీ, ఎస్టీ రైతులకు ఐదు ఎకరాలు ఉన్న ఉచితంగా డ్రిప్ పరికరాలు అందజేయడం జరిగిందని. అలాగే అన్నదాత సుఖీభవ పథకానికి 20 వేల రూపాయలు అంత చేయడానికి ప్రభుత్వం చర్యలు చేపడుతుందని తెలిపారు రైతులు నాణ్యమైన విత్తనాలు పొంది మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం వారు లబ్ధిదారులకు వేరుశనగ విత్తనాలు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి వై వి సుబ్బారావు, సర్పంచ్ మంగ్లీ బాయ్, జడ్పిటిసి మెంబర్ జి లక్ష్మీనరసమ్మ, ఆర్డీవో సువర్ణ , తెదేపా నాయకులు సామకోటి ఆదినారాయణ, సోమశేఖర, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ ఆధ్వర్యంలో ధర్నా





ప్లకార్డులు చేతబూని నిరసన వ్యక్తం చేస్తున్న వైసిపి నేతలు

**అనంతపురం, జూన్ 10 ప్రభాతవార్త బ్యూరో**

రాష్ట్ర వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు, రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న దాడులకు నిరసనగా స్థానిక జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం ఎదురుగా ఉన్న డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద, జడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ నేతృత్వంలో ధర్నా నిర్వహి ంచారు. కార్యక్రమంలో భాగంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులు రాజ్యాంగా రచయిత డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలతో నివాళులు అర్పించి, నల్ల బ్యాడ్జీలు ధరించి విగ్రహం ఎదుట ధర్నా నిర్వహించారు.

ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా ప్రతి ఒక్కరికి జీవించే హక్కు కల్పించారని, కానీ రాష్ట్రంలో మహిళలకు, బాలికలకు, బడుగు బలహీన వర్గాల ప్రజలకు రోజు రోజుకు భద్రత కరువైందని, దీనికి కూటమి ప్రభుత్వం భాధ్యత వహించి ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రభు త్వం ఏదైనా ప్రజా సంక్షేమం కోసం పాలన సాగించాలని, అలాంటిది ప్రస్తు తము రాష్ట్రంలో మహిళల రక్షణ ఆగమ్యగోచరంగా ఉందని, ఆడపిల్లల తల్లితం డులు పిల్లలను బయటకు పంపడానికి ఆలోచించే దుస్థితి ఏర్పడిందని దీనికి ప్రభుత్వం పూర్తి భాద్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో శాసన మండలి సభ్యులు మంగమ్మ, అనంతపు రము నగర పాలక సంస్థ డిప్యూటి మేయరు వాసంతి సాహిత్య, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులు పాల్గొన్నారు.

## ఏపీలో ఉన్న పార్టీలు అన్ని బిజెపికి కొమ్ముకాస్తున్నాయి

- కాంగ్రెస్ పార్టీతోనే ఏపీ అభివృద్ధి సాధ్యం: ఏపీ పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల

**పుట్టపర్తి టౌన్ జూన్ 10 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్లోని అన్ని రాజకీయ పార్టీలు మతతత్వ పార్టీ బిజెపికి కొమ్ముకాస్తున్నాయని పిసిసి రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్ షర్మిల విమర్శించారు. మంగళవారం సాయి ఆరామంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు ఇనయతుల్లా అధ్యక్షతన విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న షర్మిల విలేకరులతో మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి గ్రామస్థాయి, జిల్లాస్థాయి వరకు ఎదిగే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా కావాలన్నా, విభజన హామీలు నెరవేరాలన్న, విశాఖపట్నం ఉక్కు పరిశ్రమ నిలబడాలన్న ఒక్క కాంగ్రెస్ కే సాధ్యం అన్నారు. రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం ప్రతిపక్షం అయిన వైసిపి బీజేపీతో అంట కాగుతున్నాయన్నారు. అధికారంలోకి రాకముందు జగన్ కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదా సాధిస్తారని ప్రగల్బాలు పలికి అధికారంలోకి వస్తానే మోడీకి దాసోహం అయ్యాడు అన్నారు. అధికారంలోకి వస్తానే తల్లిని చెల్లిని జగన్ మరిచాడన్నారు. విజయమ్మని ఎప్పుడు అయితే దూరం పెట్టాడో ఆనాటి నుంచే జగన్ పతనం ప్రారంభమైందన్నారు. కూటమి ప్రభుత్వానికి చంద్రబాబుకు తాను మద్దతు ఇస్తున్నానని నాపై వైసిపి సైతానులు కొందరు చేస్తున్న ఆరోపణలు వాస్తవం కాదన్నారు. బిజెపికి కొమ్ము కాసే ఏ పార్టీకి కాంగ్రెస్ మద్దతు ఇవ్వదన్నారు. తన తండ్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి బిజెపిని ఎప్పుడూ వ్యతిరేకించే వారిని ఆయన కొడుకుగా జగన్ దారి తప్పడని తాను మాత్రం కాదన్నారు. ఆనాడు జగన్ కోసం మండుటెండలో 3500 కిలోమీటర్లు పాదయాత్ర చేసి అధికారంలోకి వచ్చే విధంగా సేవలు అందిస్తే అవన్నీ జగన్ మర్చిపోయాడన్నారు. వైసీపీ నేత రోజా మీపై రక్తసంబంధం కూడా కాదని కాంగ్రెస్ లో షర్మిలా ఉందని విమర్శలు చేస్తున్నారని విలేకరులు ప్రస్తావించగా రోజాకు రక్తసంబంధం గురించి ఏమి తెలుసు అన్నారు. నాపై ఎన్నో అబండాలు ఆ పార్టీ సైతానులు వేసిన భయపడేది లేదన్నారు. ఏపీ అన్ని విధాల అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ తోనే సాధ్యం అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి పార్టీ ముందు ఉండి నడిపించడానికి భవిష్యత్తు కార్యచరణ ప్రణాళికలు అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి ఉపాధ్యక్షుడు కోటా సత్యం, జిల్లా పార్టీ ఇన్చార్జ్ ఏఐసీసీ సభ్యుడు గణేష్ యాదవ్, నియోజకవర్గ ఇన్చార్జ్ దాదిరెడ్డి మధుసూదన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధాకర్, కేటీ శ్రీధర్, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న షర్మిల

## విద్యార్థిని హత్య కేసు ఛేదింపు

- ముద్దాయి అరెస్ట్ - జిల్లా ఎస్పి పి.జగదీష్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పి జగదీష్

**అనంతపురం కలెక్టరేట్, జూన్ 10 ప్రభాతవార్త**

అనంతపురం నగరంలోని రామకృష్ణ కాలనీకి చెందిన యెరుకల లక్ష్మీపతి కుమార్తె తన్మయి హత్య కేసును ఛేదించి ముద్దాయిని అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పి జగదీష్ తెలిపారు. మంగళవారం జిల్లా పోలీస్ ఎస్పి కార్యాలయంలోని సమావేశ భవనంలో పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ ఈ నెల 3వ తేదీ రాత్రి దాదాపు 9 గంటల సమయంలో కడుపు నొప్పిగా వుంది, కూల్ డ్రింక్ తెచ్చుకుంటానని ఇంటి నుండి బయటికి వెళ్ళి తిరిగి రాలేదని జూన్ 4వ తేదీ అమ్మాయి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనంతపురం వన్ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదు చేశారని జిల్లా ఎస్పి తెలిపారు. విచారణలో భాగంగా పోలీస్‌స్టేషన్లకు సమాచారం ఇవ్వడం జరిగిందన్నారు. ఈ క్రమంలో విద్యార్థిని కూడేరు మండలం గోట్కూరు గ్రామ పొలాల్లో అనుమానాస్పద స్థితిలో మృతి చెంది కనిపించింది. ఈ నెల 7వ తేదీ స్థానికుల సమాచారం మేరకు కూడేరు పోలీసుస్టేషన్‌లో అనుమానాస్పద మృతి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగిందన్నారు. దర్యాప్తులో భాగంగా ముద్దాయి ఉరవ నరేష్‌కు ఇంతకుముందే పెళ్లి అయి భార్యా పిల్లలు వున్నారన్నారు. తన కోరిక తీర్చుకోవడానికి అమ్మాయితో గత మూడు నెలల నుండి ప్రేమకలాపాలు నడిపాడన్నారు. ఇందులో భాగంగా మృతురాలు పెళ్లి చేసుకోవాలని బలవంతం చేయడంతో పథకం ప్రకారం తీసుకువెళ్లి బీరు బాటిల్‌తో తల మీద కొట్టి చంపివేశాడని చెప్పారు. దర్యాప్తులో భాగంగా అనంతపురం నివాసి కురుబ నరేష్‌ను ఎస్‌సి, ఎస్‌టి ప్రకారం అరెస్ట్ చేసి నేరానికి వాడిన మోటారు సైకిల్, 2 బండరాళ్లు సీజ్ చేసామన్నారు. ఇదే కేసులో ఒకటవ పోలీస్ స్టేషన్ సిఐ రాజేంద్రయాదవ్ స్పందించలేని కారణంగా అమ్మాయి చనిపోయినదని తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు జిల్లా ఎస్పి తగు చర్యలు తీసుకుని సిఐ రాజేంద్రయాదవ్‌ను సస్పెండ్ చేశామని జిల్లా ఎస్పి తెలిపారు. బాధితుల ఫిర్యాదులపైన సరైన సమయంలో స్పందించని పోలీసు అధికారులపైన తీవ్రమైన చర్యలు వుంటాయని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.



వన్ టౌన్ సిఐ రాజేంద్రయాదవ్

## నగర పంచాయతీని అన్ని విధాలుగా అభివృద్ధి చేద్దాం: ఎమ్మెల్యే రాజు



కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజు,

మడకశిర టౌన్ జూన్ 10 ప్రభాతవార్త

గత 4 సంవత్సర మున్సిపల్ కౌన్సిల్ పనితీరుకు కు ఇప్పుడు నూతనంగా ఏర్పడిన మున్సిపల్ కౌన్సిల్ పనితీరుకు మార్పు కనిపించే విధంగా పనిచేయాలని అన్నారు.గత నాలుగు సంవత్సరాల లో లక్షలోపు బిల్లులకు డబ్బులు డ్రా చేయడంతో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలు ఉన్న నేపథ్యంలో విజిలెన్స్ విచారణ చేపట్టాలని కౌన్సిల్లో తీర్మానం చేయడం జరిగింద న్నారు.మున్సిపాలిటీలో జరుగు పనులకు టెండర్ల ద్వారానే పనులు నిర్వహించాలని టెండర్లు పిలవకుండా ఏ ఒక్క పనులు కూడా చేయరాదని సూచించారు. కౌన్సిలర్లు వారంలో శుక్ర ,శనివారాలలో వార్డులలో తప్పనిసరిగా పర్యటించి ప్రజలకు నెలకొన్న సమస్యలను తెలుసుకొని పరిష్కారం దిశగా పనిచేయాలన్నారు.దీర్ఘకాలికంగా సమస్య ఉన్న తాగునీరు, మురికి కాలువ శుభ్రం చేయడం, వీధి దీపాలు ఏర్పాటు చేయడం వంటి సమస్యలు పునరావృతం కాకుండా దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కారం దిశగా కౌన్సిలర్లు పనిచేయాలని అన్నారు, ప్రభుత్వ అధికారులకు కౌన్సిలర్లకు మధ్యలో ఉంటూ సమన్వయం చేస్తూ మడకశిర మున్సిపాలిటీ అభివృద్ధిలో ముందుండే విధంగా పనిచేస్తామన్నారు.మున్సిపాలిటీలో ఉన్న నిధులను తాగునీటి సమస్య తీర్చడానికి వెచ్చించాలి. ఒక్క రూపాయి కూడా దుర్వినియోగం కాకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలోఆపద్ధర్మ చైర్మన్ వెంకట లక్ష్మమ్మ, కౌన్సిలర్లు రాజా, ఉమాశంకర్, శ్రీనివాసులు, ఓబులమ్మ శ్రీనివాస్, ప్రభావతి హనుమంతు, ప్రియాంక ఈశ్వర్, సుభద్ర నాగేంద్ర, పార్వతమ్మ దాసప్ప,సావిత్రమ్మ బలరాం, సుధాకర్ నాయక్, సుజాత రమేష్, కమిషనర్ రంగస్వామి, మున్సిపల్ సిబ్బంది,పాల్గొన్నారు,

## మహిళలపై అఘాయిత్యాల నివారణలో ప్రభుత్వం విఫలం

- దీపికా ఆధ్వర్యంలో వైసీపీ ర్యాలీ



వైసీపీ నిరసన ర్యాలీ

హిందూపురం జూన్ 10 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ లో రోజురోజుకు మహిళలపై అఘాయిత్యాలు పెరిగిపోతున్న వాటిని అరికట్టడంలో టిడిపి సారథ్యం లోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం విఫలమైందని ఆరోపిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి దీపిక వేణు ఆధ్వర్యంలో పట్టణం లో మంగళవారం నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక అంబేద్కర్ సర్కిల్ వద్ద మీడియాతో ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలు అవుతోందని విమర్శించారు. జగన్ సీఎం గా ఉన్నప్పుడు దిశా యాప్ ద్వారా మహిళలకు సత్వర రక్షణ ఉండేదని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మడకశిర పార్టీ ఇంచార్జ్ ఈరలక్కప్ప, నాయకురాలు మధుమతిరెడ్డి, నాగమణి, కౌన్సిలర్ షాజియాబాను, కవిత మొదలగువారు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బాధితులకు వేణురెడ్డి పరామర్శ

హిందూపురం జూన్ 10 ప్రభాతవార్త



బాధితుడుతో మాట్లాడుతున్న వేణురెడ్డి

మున్సిపాలిటీ పరిధి లోని మోతుకుపల్లి గ్రామ శివారు లలో సోమవారం సాయంత్రం పిడుగు పాటుకు గాయ పడి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు గుడ్డంపల్లి వేణురెడ్డి మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా బాధితులకు అండగా ఉంటామని భరోసా కల్పించే ప్రయత్నం చేశారు. మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని డాక్టర్ల ను కోరారు. పార్టీకి చెందిన పలువురు నాయకులు వెంట ఉన్నారు.

## వేరుశనగ విత్తన పంపిణీ ప్రారంభం



పంపిణీ చేస్తున్న కన్వీనర్ కుమారస్వామి తదితరులు

అగళి, జూన్ 10 ప్రభాతవార్త

మండలంలో ఉన్న 11 రైతు సేవా కేంద్రాల్లో వేరుశనగ సబ్సిడి విత్తన కాయలను ఏఓ శేఖర్‌నాయక్, కన్వీనర్ కుమారస్వామిల ఆధ్వర్యంలో మంగళవారంపంపిణీ ప్రారంభించారు. ప్రభుత్వం ఖరీఫ్ సీజన్‌లో రైతులకు వేరుశనగపంటను సాగుచేయడానికి సబ్సిడి ధరతో పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ పంపిణీ కార్యక్రమంలో కన్వీనర్ కుమారస్వామి, మాజీ ఎంపిపి నరసింహప్ప, మండలంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. వ్యవసాయశాఖలో పని చేస్తున్న చంద్ర, వెంకటేష్, దినేష్, వసంతునాయక్, పంచాయితీ కార్యదర్శి రమ్య, తదతరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే బాలకృష్ణ జన్మదిన వేడుకలు

లేపాక్షి, జూన్ 10 ప్రభాతవార్త



కేక్ కట్ చేస్తున్న నాయకులు

మండల కేంద్రమైన లేపాక్షిలో హిందూపురం ఎమ్మెల్యే, పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలను టిడిపి మండల కన్వీనర్ అభిలాష్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహం ఆవరణలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి ఆనంద్‌కుమార్, రామాంజనమ్మ, సూర్యప్రకాష్, మారుతిప్రసాద్, ఆవుల్‌రెడ్డి, వెంకటేష్, నరసింహులు, అశ్వత్థనారాయణ, డైరీ శ్రీరామప్ప, కొండూరు ప్రభాకర్‌రెడ్డి, చోళసముద్రం ప్రభాకర్‌రెడ్డి, గోవిందు, డిష్ మంజు, అరుణ, ఎన్‌బికె మూర్తి, అనిల్‌కుమార్, లేపాక్షి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎన్‌బికె ఫ్యాన్స్, తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలపై అవగాహన పెంచుకోవాలి



అంగన్వాడి సెంటర్లో మహిళలతో ప్రతిజ్ఞ చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు

మడకశిర టౌన్ జూన్ 10 ప్రభాతవార్త

బాల్య వివాహనపై అంగన్వాడి సెంటర్లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు, ప్రతి ఒక్కరూ బాల్య వివాహాలపై అవగాహన పెంచుకుని చిన్న వయస్సులో బాలికలకు వివాహాలు చేయకుండా ఉన్నత చదువులు చదువించాలని అంగన్వాడి కార్యకర్తలు తెలిపారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పట్టణంలోని కోటవీధి, ఎస్సీ కాలనీ, 7వార్డు అంగన్వాడీ కేంద్రాల్లో మంగళవారం ముగిపు సందర్భంగా కికోరి వికాసం కార్యక్రమాలను నిర్వహించారు. సూపర్వైజర్లు లీలావతి,శంకరమ్మ,అంగన్వాడి కార్యకర్తలు మాట్లాడుతూ: బాల్యవివాహాల వల్ల కలిగే అనార్థాలను వివరించారు. బాలింతలు, గర్భిణులు ఆకు కూరలను బాగా తీసుకోవాలన్నారు. పౌష్టికాహారంతో ఏర్పాటు చేసిన ప్రదర్శనను దిలకించారు. బాల్య వివాహాలను కట్టడి చేద్దామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, సంగీత, శ్రీదేవి, సునీత, ఇందిరమ్మ , లక్ష్మి.వైద్య సిబ్బంది తిప్పమ్మ,అంజినమ్మ, మెప్మా ఆర్పి శాలిని పాల్గొన్నారు.

## విత్తన వేరుశెనగ పంపిణీ ప్రారంభం



విత్తన వేరుశనగ పంపిణీనీ ప్రారంభిస్తున్న మండల వ్యవసాయ అధికారి

పెనుకొండ జూన్ 10 ప్రభాతవార్త

మండల కేంద్రమైన పెనుకొండ పట్టణంలో బుధవారం విత్తన వేరుశనగ పంపిణీ మండల వ్యవసాయ అధికారి చందన ప్రారంభించారు. పట్టణంలోని రైతు సేవా కేంద్రంలో తెలుగుదేశం నాయకులతో కలిసి ఆమె రైతులకు విత్తన వేరుశనగ కాయలు అందించారు. కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ రైతులకు సకాలంలో ప్రభుత్వం విత్తన వేరుశనగ అందజేయడం జరిగిందన్నారు. ఎకరా వరకు భూమి కలిగిన రైతులకు ఒక బస్తా ఆపై భూమి కలిగిన రైతులకు గరిష్టంగా మూడో బస్తాలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు రైతులకు 40 శాతం సబ్సిడీపై వేరుశనగ అందించడం జరుగుతుందన్నారు రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవాలన్నారు. మండలంలోని అన్ని రైతు సేవ కేంద్రాలలో రైతులు విత్తనాలు తీసుకోవచ్చు అన్నారు కార్యక్రమంలోటిడిపి పట్టణ కన్వీనర్ శ్రీరాములు యాదవ్ మండల కన్వీనర్ ఏఈవో,రైతు సేవ కేంద్రం సిబ్బంది రైతు లు పాల్గొన్నారు.

## బొలెరో వాహనం ఢీ కొని గుర్రం మృతి

గోరంట్ల, జూన్ 10 ప్రభాతవార్త



బోల్తా పడిన వాహనం

గోరంట్ల మండలంలోని అక్కరావులపల్లి బిసి కాలనీ వద్ద కొత్తచెరువు గోరంట్ల ప్రధాన రహదారిలోని కరావులపల్లి బస్టాండ్ వద్ద అరటికాయలు తరలిస్తున్న బొలెరో వాహనం ఢీకొన్న సంఘటనలో ఒక గుర్రం అక్కడికక్కడే మృతి చెందింది. ప్రమాదానికి గురైన బొలెరో వాహనం బోల్తా పడ్డ సంఘటనను గమనించని మరో ద్విచక్ర వాహనదారుడు ఆ వాహనాన్ని ఢీకొని తీవ్ర గాయాల పాలయ్యాడు. వివరాలు ఇలా వున్నాయి. కడప జిల్లా పార్నపల్లి ప్రాంతం నుండి అరటికాయలను బెంగళూరుకు తరలిస్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగినట్లు ఆ వాహన డ్రైవర్ గోరంట్లకు చెందిన బాబ్‌జాన్ తెలిపారు. ఈ సంఘటనపై పోలీసులు విచారణ చేపడుతున్నారు.

### కేంద్రీయ విశ్వ విద్యాలయంలో

## అడ్మిషన్లకు దరఖాస్తుల ఆహ్వానం

గోరంట్ల, జూన్ 10 ప్రభాతవార్త

మండలంలోని పాలసముద్రం వద్ద వున్న కేంద్ర నాసిన్ అకాడమీ ఆవరణలోని కేంద్రీయ విద్యాలయంలో 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు విద్యార్థినీ విద్యార్థులకు అడ్మిషన్లు ప్రారంభమవుతున్నట్లు మండల విద్యాశాఖ అధికారి జాన్‌రెడ్డప్ప తెలిపారు. ఈ నెల 16వ తేదీ నుండి అడ్మిషన్లు ప్రారంభమవుతాయన్నారు. నాసిన్‌లోని కేంద్రీయ విద్యాలయంలో అడ్మిషన్ ఫారం లభిస్తాయని ఆసక్తిగల విద్యార్థుల తల్లిదండ్రులు దరఖాస్తులు చేసుకోవచ్చని మండల విద్యాశాఖ అధికారి జాన్‌రెడ్డప్ప తెలిపారు.

## ఘనంగా బాలయ్య జన్మదిన వేడుకలు



పండ్లు అందిస్తున్న రాఘవేంద్ర, వెంకటేష్



అన్నదానం చేస్తున్న మంగేష్ తదితరులు



చీరలు పంపిణీ చేస్తున్న ఆనంద్

హిందూపురం టౌన్ జూన్ 10 ప్రభాతవార్త

ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పుట్టినరోజు సందర్భంగా మంగళవారం హిందూపురంలో ఆ పార్టీ శ్రేణులు ఘనంగా వేడుకలు, సేవా కార్యక్రమాలు నిర్వహించారు. 25 వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్, పట్టణ టిడిపి కోఆర్డినేటర్ రాఘవేంద్ర ఆధ్వర్యంలో బాలసదన్ లో జరిగిన కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు మద్దిపాట్ల వెంకటేష్ తదితరులు హాజరై విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, పండ్లు అందజేశారు. ఆ పార్టీ సీనియర్ నాయకులు మంగేష్ నేతృత్వంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అదే విధంగా వాల్మీకి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ ఆనంద్ తన నివాసం వద్ద 500 మంది పేదలకు చీరలు పంపిణీ చేశారు. వారధి ట్రస్ట్ ద్వారా గోమాత గోశాలకు రూ.10,116 లను జనసేన నాయకులు నిమ్మకాయల రాము అందించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద భారీ కేకును మున్సిపల్ చైర్మన్ రమేష్ తదితరులు కట్ చేశారు. ఎమ్మెల్యే పి ఏ లు వీరయ్య బాలాజీ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా పలుచోట్ల మొక్కలు నాటారు. కౌన్సిలర్ దుర్గ మంజుల నవీన్, దుర్గా నాని నేతృత్వంలో 9 వార్డు లో కేక్ కటింగ్ తో పాటు మున్సిపల్ కార్మికులకు దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ మాజీ చైర్మన్ అనిల్ కుమార్, నెట్టెప్ప, చంద్రమోహన్ యాదవ్ మొదలగువారు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కేంద్రమంత్రితో హిందూపురం ఎంపీ భేటీ




కేంద్రమంత్రి హెచ్ డి కుమార్ స్వామిని కలిసిన హిందూపురం ఎంపీ బీకే పార్థసారథి

పెనుకొండ జూన్ 10 ప్రభాతవార్త

కేంద్ర భారీ పరిశ్రమలు శాఖ కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల శాఖల కేంద్రమంత్రి హెచ్ డి కుమారస్వామిని సి ఎస్ ఆర్ నిధులు విడుదల చేయాలని పార్లమెంటు సభ్యులు బీకే పార్థసారథి కోరారు. బుధవారం ఢిల్లీలో కేంద్రమంత్రి చాంబర్ లో ఎంపీ కలిశారు హిందూపురం పార్లమెంటు పరిధిలో పలు ప్రభుత్వ ప్రైవేటు భారీ పరిశ్రమలు నెలకొన్నాయని అయితే పరిశ్రమల నుండి రావలసిన సి ఎస్ ఆర్ నిధులు విడుదల కావడం లేదని ఎంపీ వివరించారు నిధులు విడుదల కాకపోవడంతో పార్లమెంటు పరిధిలో అభివృద్ధి కుంటుపడుతున్నదని తెలిపారు. నిధుల విడుదలపై ప్రత్యేక దృష్టి సారించి సాధ్యమైనంత త్వరగా నిధులు విడుదలకు కృషి చేయాలని కేంద్ర మంత్రిని ఎంపీ కోరారు.

## మండలంలో వికసిత్‌కృషి సంకల్ప్ అభియాన్ కార్యక్రమం

- మే 29 నుంచి జూన్ 12 వరకు వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం : శాస్త్రవేత్తల బృందం



రైతులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

కొత్తచెరువు జూన్10 ప్రభాత వార్త

వ్యవసాయ రంగంలో అధిక మోతాదు లో ఉపయోగించే ఎరువులు, పురుగు మందులకు స్వస్తి చెప్పి, పంటల సాగులో రైతులు వైవిధ్యతను ప్రోత్సహించాలని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. మండల పరిధిలోని కొడపగానిపల్లి, బైరాపురం, మీర్జాపురం రైతు సేవా కేంద్రంలో మంగళవారం వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంను శాస్త్రవేత్తలు వ్యవసాయ శాఖ అధికారులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కృషి విజ్ఞాన్ కేంద్రం శాస్త్రవేత్తలు మాట్లాడుతూ మన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దేశంలోని700 జిల్లాల్లో రెండువేల కంటే ఎక్కువగా శాస్త్రీయ బృందాలు గ్రామాలలో పర్యటించి, వ్యవసాయంలో నూతన సాంకేతికత మరియు కేంద్ర రాష్ట్ర వ్యవసాయ పథకాల పై రైతులకు. అవగాహన కల్పించడం వ్యవసాయ సమాచారం, నూతన పద్ధతులు, వంగడాల విషయాలు, డ్రోన్ స్ప్రేయింగ్ తదితర అంశాల తెలిపారు. అలాగే వివిధ రంగాల్లో కేంద్ర ప్రభుత్వం వచ్చే సబ్సిడీ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమాన్ని మే 29 నుంచి జూన్ 12 వరకు ప్రతి రోజు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో, శాస్త్రవేత్తలు సి సిఆర్ ఐ డి ఏ హైదరాబాద్ డాక్టర్ రాజు, డాక్టర్ వి. యుగంధర్, డాక్టర్ ఎం హరిణి, డాక్టర్ శిరీష, మండల వ్యవసాయ అధికారి నటరాజ్, హార్టికల్చర్ అసిస్టెంట్లులు నవీన్, కౌశిక్ ప్రతాపరెడ్డి అశ్విని బైరాపురం సర్పంచ్ రవి కుమార్ మీర్జాపురం మరియు కొడపగానిపల్లి గ్రామాలలో రైతులు భయపరెడ్డి సంజీవరెడ్డి జయ చంద్రారెడ్డి బావయ్య రామచంద్ర తదితరులు నిర్వహించారు.

## యోగ పోటీల్లో విజేతలుగా హిందూపురం



యోగ పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

పుట్టపర్తి (కలెక్టరేట్), జూన్ 10, ప్రభాతవార్త

శ్రీ సత్యసాయిజిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో హారతి ఘాట్ నందు 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా మంగళవారం నిర్వహించిన యోగ పోటీలలో హిందూపురం కు చెందిన. పి దేవయాని, కే మమత, శిల్పాలు విజేతలుగా నిలిచారు. మంగళవారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు జిల్లా స్థాయి యోగా పోటీలు నిర్వహించారు.ఈ యోగా పోటీలకు నోడల్ ఆఫీసర్లుగా డిఆర్డిఏ పిడి నరసయ్య,జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి శివ రంగప్రసాద్ పుట్టపర్తి మున్సిపల్ కమిషనర్ కార్తీక్ కు వ్యవహరించారు. ఈ పోటీలలో18 సంవత్సరంల వయసు నుండి 35 సంవత్సరాల వయసు వరకు గల యువ బాల బాలికలు పాల్గొన్నారు. మండలములో పోటీల లో పాల్గొని విజేతలైన వారే ఇందులో పాల్గొనడం జరిగిందని అధికారులు తెలియజేశారు. ఈ పోటీలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే ప్రతిపాదించబడినటు వంటి జూరీ సభ్యులైన ముదిగుబ్బకు చెందిన పి.ప్రభావతి, హిందూపురంకు చెందిన సూర్యకృష్ణ, ప్రొఫెసర్ నారాయణరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.

## ఘనంగా బాలయ్య జన్మదిన వేడుకలు



బర్తడే వేడుకల్లో పాల్గొన్న బాలయ్య అభిమానులు

గోరంట్ల, జూన్ 10 ప్రభాతవార్త

సినీ హీరో, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ 65వ జన్మదినాన్ని పురస్కరించుకొని మంగళవారం గోరంట్ల పట్టణంలోని రామకృష్ణ థియేటర్ కాంప్లెక్స్ ఆవరణలో మండల బాలకృష్ణ అభిమాన సంఘం నాయకులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల బాలకృష్ణ అభిమాన సంఘం నాయకులు బాచన్నపల్లి కృష్ణమూర్తి, మల్లికార్జున, డీలర్ త్యాగ, ఎస్వి నారాయణ, హరి, మణిశేఖర్, టీస్టాల్ రమణ, సుబహాన్, తదితరులు బాలయ్య జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహిస్తూ ప్రత్యేకంగా తయారు చేయించిన కేక్‌ను కట్ చేసి పలువురికి పంచి పెడుతూ సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో తిప్పరాసుపల్లి రాజు, ఎల్ఎన్ నారాయణస్వామి, శ్రీనివాసులు, ఈశ్వర, ఈడిగ రమేష్, గార్మెంట్స్ ఆది, టైలర్ లక్ష్మీనరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలయ్య పుట్టినరోజు వేడుకలు

కొత్తచెరువు జూన్10 ప్రభాతవార్త

సినీ నటుడు హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ 65వ జన్మదిన వేడుకలు కొత్తచెరువు ఎన్టీఆర్ సర్కిల్ నందు బాలయ్య అభిమానులు తెలుగుదేశం పార్టీ నాయకులు మహిళలు కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు ముందుగా నందమూరి బాలకృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు అనంతరం పెద్ద ఎత్తున ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసే ఒకరికి ఒకరు తినిపించుకున్నారు అనంతరం కొత్తచెరువు ప్రభుత్వాసుపత్రిలో రోగులకు బ్రెడ్లు పాలు పండ్లు పంపిణీ చేశారు.

## దళిత బాలికపై జరిగిన అఘాయిత్యానికి న్యాయం చేయాలని పోరాడాలి

- అంతేకాని పరిటాల కుటుంబంపై నిందలు వేసి బురదజల్లే యత్నం చేస్తున్నావు
- సత్యసాయి జిల్లా అధికార ప్రతినిధి తెలుగుదేశం పార్టీ సుబ్బరాయుడు

రామగిరి, జూన్ 10 ప్రభాతవార్త

సత్యసాయి జిల్లా రామగిరి మండలం ఏడుగురాళ్లపల్లి గ్రామంలో జరిగిన మైనర్ బాలికపై అత్యాచార ఘటం ఖండిస్తూ సత్యసాయి జిల్లా అధికార ప్రతినిధి తెలుగుదేశం పార్టీ సుబ్బరాయుడు మాట్లాడుతూ..అయ్యా ప్రకాష్ రెడ్డి గతంలో జరిగిన వాస్తవాలు మర్చిపోయావా నీకు ఆ రోజుల్లో కాంగ్రెస్ పార్టీ నడిపిన అరాచకాలు కావచ్చు మీరు చేసిన పల్లెల్లో గూండాయిజం కావచ్చు.. దౌర్జన్యాలు కావచ్చు.. అదే కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏడుగురాళ్లపల్లి గాది కుంట దళితుల హింసిస్తూ ఎస్సి, బీసీ మైనార్టీలను ఆ రెండు పనులను చిత్రహింసలు చేస్తూ ఆ రెండు గ్రామాల్లో అగ్నికి హాహుతైన కాలం మరిచిపోయావా గతంలో వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలి కానీ నువ్వు ఈరోజు మాట్లాడుతూ ఏడు గుర్రాల పల్లి తెలుగుదేశం కంచుకోట అంటున్నావ్. ఏడు గుర్రాలు పలికి తెలుగుదేశం కంచుకోట అయినప్పుడు అదే మీ వైసీపీకి రెండు వార్డ్ నెంబర్లు ఒక ఎంపీటీసీ గెలిచిన చరిత్ర మరిచిపోయావా? అంటే నువ్వు ఎక్కడ తిరిగి పరిటాల కుటుంబంపై బురదజల్లే ప్రయత్నం చేస్తావు తప్ప వాస్తవాలు తెలుసుకొని మాట్లాడు అన్నారు. ఆ అమ్మాయికి ఆ కుటుంబానికి ఏదైనా న్యాయం చేసి ఎవరైతే నిందితులు ఉండారో వారిని శిక్షించాలని ప్రభుత్వంపై పోరాటం చేయి కానీ ఇలా బురదజల్లే ప్రయత్నాలు మాత్రం మానుకోమని ప్రకాష్ రెడ్డికి హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఎం.సుబ్బరాయుడు సత్యసాయి జిల్లా అధికార ప్రతినిధి. డి.పోతన్న మార్కెట్ యార్డ్ డైరెక్టర్ భీమలకుంట కిష్టప్ప. పడిగన్న, జి బొమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినిలు, చిన్నారుల మీద జరిగే దాడులు అరికట్టండి

- రుద్రంపేట ఎంపీటీసీ మహబూబ్ బీ సాదిక్.



తన్మయికి న్యాయం చేయాలని నిరసన తెలుపుతున్న దృశ్యం

అనంతపురంలో జూన్ 10 ప్రభాతవార్త

అతికిరాకంగా హత్యకు గురైన తమ్మయి కి న్యాయం చేయాలని అనంత రూరల్ మండలం రుద్రంపేట వైఎస్ఆర్సిపి ఎంపీటీసీ మహబూబ్ బీ సాదిక్, గ్రామ వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాలు ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా రుద్రంపేట వైస్సార్సీపీ ఎంపీటీసీ మహబూబ్‌బీ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు అవుతున్న కూడా మహిళల, విద్యార్థినిలు, చిన్నారుల మీద అత్యాచారాలు, హత్యలు దాడులు జరుగుతున్నా కూడా, ఈ ప్రభుత్వాలు కూడా వారి రక్షణ కోసం పాటు పడడం లేదని, అంతేకాకుండా ఇటీవల కాలంలో కడప జిల్లా మైలవరంలో చిన్నారిని హత్య చేయడం, శ్రీ సత్యసాయిజిల్లా, రామగిరి మండలం, ఏడు గుర్రాల పల్లికి చెందిన దళిత విద్యార్థినికి అత్యాచారం చేయడం, అంతే కాకుండా ఆ ఘటన మరొక ముందే అనంతపురం జిల్లా, రామకృష్ణ కాలనీకి చెందినటు వంటి ఇంటర్మీడియట్ విద్యార్థిని తన్మయిని అతి దారుణంగా హత్య చేయడం చూస్తుంటే, రాష్ట్రంలో పూర్తిగా మహిళలకు, చిన్నారులకు, విద్యార్థిని లకు రక్షణ కరువైందని, వీటన్నిటి పైన రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా బాధ్యత తీసుకొని, పోలీసు వ్యవస్థకు పూర్తిస్థాయిలో సమగ్ర దర్యాప్తు విచారణ చేయించి, ఇటువంటి ఘటనలు పాల్పడుతున్నటువంటి నిందితులకు న్యాయస్థానంలో శిక్షపడేలా రాష్ట్ర ప్రభుత్వము మరియు పోలీసు వ్యవస్థ పని చేయాలని, నిందితులు ఏ రాజకీయ పార్టీకి చెందిన వారైనా చట్టం దృష్టిలో వారిని శిక్షించేలా పోలీసు వ్యవస్థ పని చేయాలని, అంతేకాకుండా రాష్ట్రంలో మహిళలకు పూర్తిగా రక్షణ కరువైందనేటు వంటి అంశం మీద, పూర్తిస్థాయి రాష్ట్ర ప్రజలకు నివృత్తి చేయాల్సినటువంటి అవసరం రాష్ట్ర ప్రభుత్వం మీద, మరియు హోం శాఖ మంత్రి అనిత మీద ఉన్నదని, ఎస్సీ ఎస్టీ మహిళలు తమ విద్యార్థుల పైన భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు జరగకుండా చూడవలసిన బాధ్యత కూడా రాష్ట్ర ప్రభుత్వం మీద ఉన్నదని, బాధిత కుటుంబాలకి పూర్తిస్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉండి, వారికి న్యాయం జరిగేలా చూడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎంపీటీసీ మహబూబ్ బీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీలోని వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాలు తదితరుకు పాల్గొన్నారు.

## తాగుడుకు బానిసై వ్యక్తి ఆత్మహత్య

పుట్టపర్తి టౌన్, జూన్ 10, ప్రభాతవార్త



వెంకట నారాయణ ఫైల్ ఫోటో

తాగుడుకు బానిసై కడుపునొప్పి తాళలేక వ్యక్తి పుట్టపర్తిలో ఆత్మహత్య పాల్పడ్డాడు. పట్టణంలో గుజిరి వ్యాపారం చేసుకుని జీవనం సాగిస్తున్న వెంకటనారాయణ (38) అనే వ్యక్తి మంగళవారం మధ్యాహ్నం తన ఇంటిలో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని మృతి చెందాడు. తాగుడుకు బానిసయ్య వెంకటనారాయణ కొంతకాలంగా అనారోగ్య బారిన పడ్డాడు. బంధువులు తెలిపిన వివరాల మేరకు పుట్టపర్తి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## వ్యక్తి మిస్సింగ్ కేసు నమోదు

బత్తలపల్లి, జూన్ 10 ప్రభాతవార్త



ఈరావులప్ప ఫైల్ ఫోటో

మండలంలోని పత్యాపురం గ్రామానికి చెందిన మండ్లి ఈరావులప్ప అనే వ్యక్తి కనిపించడం లేదని తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తిమ్మప్ప కుమారుడు ఈ రావులప్ప ఆదివారం ఉదయం ఏడు గంటలకు సమయంలో ఇంట్లో తన భార్య శిరీష తో గొడవపడి మేకలకు ఆకు తీసుకొని వస్తానని చెప్పి ఇంటి నుండి వెళ్లి తిరిగి రాలేదన్నారు. దీంతో అతని కోసం చుట్టుపక్కల గ్రామాలు, ధర్మవరం, అనంతపురం, ముదిగుబ్బ,కదిరి రైల్వే స్టేషన్, బస్టాండ్లో వెతికినప్పటికీ కనపడలేదన్నారు. హీరోలప్ప కనపడకపోయేసరికి మంగళవారం ఈరావులప్ప తండ్రి తిమ్మప్ప ఫిర్యాదు చేశాడన్నారు. తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు బత్తలపల్లి పోలీస్ స్టేషన్లో మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## పత్రికా కార్యాలయాలపై దాడి హేయమైన చర్య



ఎస్ఐ సోమశేఖర్ కు వినతి పత్రం అందజేస్తున్న పాత్రికేయులు.

బత్తలపల్లి, జూన్ 10 ప్రభాతవార్త

రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో సాక్షి కార్యాలయాలపై దాడులు చేయడం ఏమైన చర్య అని మండల పాత్రికేయులు అన్నారు. మంగళవారం బత్తలపల్లి ఎస్ఐ సోమశేఖరుకు ఏపీయూడబ్ల్యూజే జిల్లా సహాయ కార్యదర్శి మదనాపు రామాంజనేయులు, దర్మవరం డివిజన్ ప్రధాన కార్యదర్శి జాంపుల అజయ్ చౌదరి, మండల అధ్యక్షులు మదనాపు శ్రీనివాసులు ఆధ్వర్యంలో మండలంలోని జర్నలిస్టులు కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు సాకే శ్రీనివాసులు, కప్పుల హరికృష్ణ, మదనావు కృపాకర్ మదరావు రాజశేఖర్, వెంకటచౌదరి, నాకే వన్నూరప్పలతో పాటు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నాడు.

03ATP10_03ATP10.qxd 11-06-2025 AM 12:03 Page 1



# యోగాను మన జీవన విధానంలో భాగం చేసుకోవాలి

## - జిల్లా సైనిక సంక్షేమ అధికారి తిమ్మప్ప



యోగాసనాల ఉపయోగాలను వివరిస్తున్న పి.తిమ్మప్ప





యోగాసనాలు వేస్తున్న దృశ్యాలు

అనంతపురం, జూన్ 10 ప్రభాతవార్త బ్యూరో

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నగర శివారులో ఉన్న బ్రాహ్మణపల్లి ఎన్‌సీసీ క్యాంప్‌లో మంగళవారం ఉదయం జిల్లా సైనిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమంలో అనంతపురము జిల్లా సైనిక సంక్షేమ అధికారి పి.తిమ్మప్ప పాల్గొని మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ యోగాను వారి వారి దైనందిక జీవన విధానంలో ఒక భాగంగా చేసుకుని నిత్య జీవితంలో ఎదురయ్యే ఒత్తిడిని అధిగమించి ఆరోగ్యకరమైన, ఆనందదాయకమైన జీవితాన్ని గడపడానికి ప్రయత్నం చేయాలని కోరారు. నెల 21 న నిర్వహిం చనున్న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభు త్వం, జిల్లా కలెక్టర్ డా.వినోద్ కుమార్ ఆదేశాల మేరకు నగర శివారులో ఉన్న బ్రాహ్మణపల్లి ఎన్‌సీసీ క్యాంప్‌లో మంగళవారం ఉదయం జిల్లా సైనిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన విజన్ స్వర్ణాంధ్ర లక్ష్యసాధనలో భాగంగా వెల్తీ, హెల్తీ, హ్యాపీ ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి, ఆరోగ్యకర దేశాభివృద్ధికి సోపానంగా 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ క్యాంపెయిన్‌ను గత నెల 21 నుండి చేపట్టి ఈ నెల 21న ముగుస్తుందని, ఇందులో భాగంగా జిల్లాలో వీలైనంత ఎక్కువ మందికి యోగాంధ్రపై అవగాహన కల్పించేందుకు జిల్లా కలెక్టర్ డా.వినోద్ కుమార్ వి.జారీ చేసిన షెడ్యూలు ప్రకారం మంగళవారం ఉదయం బ్రాహ్మణ పల్లిలో ఉన్న 6ఆంధ్ర గర్ల్స్ ఎన్‌సీసీ బెటాలియన్ కల్నల్ రోడ్రిగ్స్ అనుమతితో, నోడల్ అధికారి డీఎంహెచ్ఓ డా.ఈ.బి.దేవి, యోగా మాస్టర్ల సహకారంతో దాదాపు 350 మంది ఎన్‌సీసీ బాలికలు, ఎన్‌సీసీ ఆర్మీ అధికారులు, మాజీ సైనికులకు యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం జరిగిందని పి. తిమ్మప్ప అన్నారు. దేశ రక్షణ కోసం సరిహద్దుల్లో ఎంతో క్లిష్టతరమైన పరిస్థితులలో విధులు నిర్వహించి రిటైర్ అయి క్రమశిక్షణతో కూడిన వ్యాయామం, యోగాతో ఆరోగ్యంగా జీవిస్తున్న మాజీ సైనికులను ఆదర్శంగా తీసుకొని ఎన్‌సీసీ విద్యార్థులు క్యాంపులో ఇస్తున్న క్రమశిక్షణతో కూడిన ఫిజికల్ ఫిట్నెస్ శిక్షణకు యోగ సాధనను కూడా జోడించి మెంటల్ ఫిట్నెస్ పొంది సమాజంలో ఆదర్శ పౌరులుగా ఎదిగి మన అమర జవాన్ మురళి నాయక్ లాంటి ఆర్మీ జవాన్‌ను స్ఫూర్తిగా తీసుకొని ఆర్మీలో చేరి దేశానికి సేవ చేయాలని సైనిక సంక్షేమ అధికారి పి.తిమ్మప్ప ఎన్.సీ.సీ విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఎన్‌సీసీ 6 ఆంధ్రగర్ల్స్ బెటాలియన్ కల్నల్ ఎల్.డి.రోడ్రిగ్స్ మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు జిల్లా యంత్రాంగం, సైనిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఎన్‌సీసీ క్యాడెట్స్, మాజీ సైనికుల కోసం తమ క్యాంప్‌లో యోగాంధ్ర నిర్వహించడం అభినం దనీయమని, ఎన్‌సీసీ శిక్షణలో యోగాను కూడా ప్రోత్సహిస్తామని కల్నల్ అన్నారు. తమ క్యాంపులో యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవం తంగా నిర్వహించిన జిల్లా సైనిక సంక్షేమ అధికారికి, డీఎంహెచ్ఓలకు కల్నల్ రోడ్రిగ్స్ అభినందనలను తెలిపారు. డీఎంహెచ్ఓ డా.ఈబి దేవి మాట్లాడు తూ.. స్ట్రెస్ వల్ల యువత ఎక్కువగా సైకోసోమాటిక్ వ్యాధులకు గురవుతు న్నారని అందువల్ల ప్రతి రోజూ క్రమం తప్పకుండా యోగాను సాధన చేసి జీవన శైలి వ్యాధులను దూరం చేసుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు యోగాంధ్రను ప్రతి శాఖ సమన్వయంతో జిల్లా అంతటా నిర్వహిస్తున్నామని ఆమె తెలిపారు. అనంతరం, బ్రహ్మకుమారీస్ యోగా మాస్టర్ రఘునాథ్, స్వామి వివేకానంద యోగా కేంద్రం యోగా మాస్టర్ ఎం.రాజశేఖర్ రెడ్డి నిర్వహించిన యోగాంధ్ర ఆసనాలు, ప్రాణాయామ, ధ్యానం కార్యక్రమంలో 350 మంది మాజీ సైనికులు, ఎన్‌సీసీ బాలికల క్యాడెట్స్, జిల్లా సైనిక సంక్షేమ అధికారి తిమ్మప్ప, కల్నల్ రోడ్రిగ్స్, డిఎంహెచ్ ఓ డాక్టర్ ఈబిదేవి, ఏఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వర రెడ్డి, ఎన్‌సీసీ అధికారులు కెప్టెన్ శారద, సంగీత శశికళ, లెఫ్టినెంట్ జైను బేగం, తోట నాగేంద్ర ప్రసాద్, కూడేరు మెడికల్ ఆఫీసర్ డా.ఉషా, సైనిక సంక్షేమం కార్యాలయ సిబ్బంది గిరీష్, బాబా, అనిల్, హెల్త్ ఎక్స టెన్షన్ ఆఫీసర్ గంగాధర్, ఆయుష్ శాఖ సిబ్బంది లాల్యా నాయక్, తదితరులు పాల్గొని యోగాసనాలు వేసి యోగాంధ్ర ప్రతిజ్ఞ చేశారు.

# రైతు సంక్షేమమే ముఖ్యమంత్రి చంద్రన్న ధ్యేయం

## మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి



వేరుశనగ కాయలు పంపిణీ చేస్తున్న పల్లె రఘునాథరెడ్డి

నల్ల మాడ జూన్ 10 ప్రభాతవార్త,

రైతుల సంక్షేమమే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ధ్యేయమని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. నల్లమాడలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రైతులకు ఏర్పాటుచేసిన వేరుశన కాయల పంపిణీ కార్యక్రమానికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి హాజరై మాట్లాడారు. రైతులకు సకాలంలో ప్రభుత్వం ఆధ్వర్యంలో నాణ్యమైన విత్తన వేరుశెనక్కాయలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో రైతు సంక్షేమాన్ని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం గాలికి వదిలేసిందని విమర్శించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు జూన్ 21 అన్నదాత సుఖీభవ ద్వారా రైతుల ఖాతాల్లోకి నిధులు జమ చేయనున్నట్లు తెలిపారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను దశల వారీగా నెరవేరుస్తోందని పేర్కొన్నారు ఇలాంటి మంచి ప్రభుత్వాన్ని ప్రజ లు గుర్తుపెట్టుకోవాలని కోరా రు. ఒక్కొక్క రైతుకు 40 శాతం రాయితీతో ఒక పాస్ పుస్తకానికి మూడు బస్తాల చొప్పున వేరుశనగ విత్తన కాయలను అందిస్తోందని తెలిపారు. ప్రతి రైతు విత్తన వేరు శన క్కాయలు పొంది సకాలంలో ప ంటలు సాగు చేసుకోవాలని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘు నాథ్‌రెడ్డి రైతా ంగానికి సూచిం చారు. ఈ కార్యక్రమంలో తహసి ల్దార్ రంగ నాయకులు, ఎం పీడీవో ఆజాద్, వ్యవసాయ శాఖ అధికారి, మండల కన్వీనర్లు మైలే శంకర్, బుట్టి నాగభూషణం నాయు డు, అమ్మాయిల రామచంద్ర, గెన్ రెడ్డి, కుండ శివారెడ్డి, దుండికోట కేశవ రెడ్డి, పాపారాయుడు, సలాం ఖాన, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పెరిగిన మద్యం ధరలు

## - యదేచ్ఛగా అధిక ధరల తో విక్రయాలు చేస్తున్న మద్యం దుకాణాలు

నార్పల జూన్ 10, ప్రభాతవార్త

నార్పల మండల కేంద్రం లో 3 మద్యం షాపులు మరియు గూగూడు లో 1 మద్యం షాపల యజమానులు యదే చ్ఛగా అధిక ధరలతో మద్యాన్ని విక్రయిస్తున్నారు. ప్రభుత్వ హామీలను ధిక్కరించి , నిబంధనలను పాటించకుండా మద్య దుకాణాల యజమానులే కొత్త పాలసీని తీసుకొచ్చే రీతిలో వ్యవహరిస్తున్నారు. నార్పల మండల కేంద్రంలో ఉన్న నాలుగు షాపులు సిండికేట్ అయ్యాయని మద్యం ప్రియులు లబోదిబో అంటున్నారు. ఒక్కొక్క బాటిల్ మీద ఎం ఆర్ పి ధర కంటే 10 రూపాయలు అదనంగా తీసుకుంటున్నారని స్థానికులు చర్చించుకుంటున్నారు. ఎక్సైజ్ శాఖ వారు ఇంతటి మో సాన్ని అరికట్టగలరా...? మందు బాబులకు ఈ అదనపు భారాన్ని తగ్గించగలరా ? నియమ నిబంధనలు పాటించని వైన్ షాపుల మీద చర్య తీసుకోగలరా..? అని స్థానిక ప్రజలలో చర్చనీ అంశంగా మారింది. అతి దగ్గరలో గోగుడు ఉత్సవాలు జరిగే ఈ కోణంలో ఇలాంటి అధిక ధరలతో మందు బాబులను నట్టేట ముంచేస్తున్నారు. గూగుడు కుళాయి స్వామి ఉత్సవాలలో లక్షలాది మంది భక్తులతో కిటికీటలాడే పరిస్థితుల్లో మద్యం యజమానులు సొమ్ము చేసుకోవాలనే ఆలోచనతో నిబంధనలు అధిక్రమించి ఒక్కొక్క బాటిల్ మీద 10 రూపాయలు పెంచి అమ్ముతున్నారు. మద్యం ధరలు ఇలా ఉన్నాయి ప్రభుత్వ ధర వైన్ షాప్ ధ ర1. మెన్షన్ హౌస్ 200/ 210/ 2. ఓల్డ్ అడ్మీరియల్ 130/ 140/ 3. కింగ్స్ వెల్ 150/ 160/ 4. బెంగుళూరు విస్కీ 100/ 110/ 5. రాయల్ స్టార్క్ 220/ 230/ 6. కింగ్‌ఫిషర్ బీర్ 200 / 210 ఇలా మద్యం దుకాణాలలో ఉన్న ప్రతి బ్రాండ్ మీద ఇంత పెద్ద మోసం జరుగుతుంది. అధిక ధరలతో మందు బాబుల పాకెట్లకు చిల్లులు పడుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం మద్యం అధిక ధరలపై జోక్యం చేసుకొని దోపిడీ చేసే మద్యం యజమానుల లైసెన్సులను రద్దు చేయాలని ప్రజా శ్రామిక వర్గాలు డిమాండ్ చేస్తున్నాయి.

# మానవ మృగాలను కఠినంగా శిక్షించాలి

## - తన్మయి ఆత్మకు నివాళులు - అఖిల భారత రైతు కూలీ సంఘం



కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న రైతుకూలీ సంఘం నాయకులు

కూడేరు, జూన్ 10 ప్రభాతవార్త

రాష్ట్రంలో దళిత ఆడకూతురులపైన జరుగుతున్న అత్యాచారాలకు వ్యతిరేకంగా అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో కూడేరు మం డల కేంద్రంలో కలగల రోడ్డు సర్కిల్ నుండి వైయస్ రాజశేఖర్ రెడ్డి సర్కిల్ వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి గంట పాటు నిరసన కార్యక్ర మాన్ని నిర్వహించారు. పది రోజుల క్రితం రామగిరి మండలం పేరూరు పంచాయతీ ఏడుగుర్రాల పల్లిలో ఒక దళిత అమ్మాయిని 14 మంది రౌడీ కీచకులు గత కొన్ని నెలలుగా అమ్మాయిని బంధించి ఎవరికి తోచినప్పుడల్లా అమ్మాయిపైన అత్యాచారం చేస్తూ ఆ అమ్మాయికి నరకయాతన చూపిం చడమే కాకుండా అమ్మాయిని గర్భవతి అని కూడా చేయడం జరిగింది.

కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఇలాంటి వారిని కేసుల వరకే పరిమితం కాకుండా కఠినంగా శిక్షించే నడిరోడ్డులో ఉరితీయాలని డిమాండ్ చేశారు. ఇది ఒక్కటే కాకుండా కూడేరు మండలం బ్రాహ్మణపల్లి దగ్గర ఎన్‌సిసి నగర వెనక భాగమున 19 ఏళ్ల యువతిని ప్రేమ పేరుతో వంచించి ఆ అమ్మాయి ప్రేమించిన వాడిని పెళ్లి చేసుకోవాలని డిమాండ్ చేస్తుండడంతో నరేష్ అనే అబ్బాయి తన ఫ్రెండ్స్ అయినటువంటి మరొక ఇద్దరూ ఆ అమ్మాయిని మాయ మాట లు చెప్పి ఇంటి నుంచి బయటకు తీసుకువచ్చి అతి కిరాతకంగా తలపై బండ రాయితో కొట్టి అమ్మాయి హత్య చేయడం జరిగింది. ఇలాంటి దుర్ఘటన పైన రాష్ట్ర హోం మంత్రి అనిత, అలాగ కూటమి ప్రభుత్వం ఇలాంటి దుర్ఘటన లుపైన చర్చించి ఇలాంటి సంఘటనలకు పాల్పడుతున్న నరహం తకులను కఠినంగా శిక్షించాలని అఖిల భారత రైతు కూలి సంఘం డిమాండ్ చేస్తోం దన్నారు. తెలుగు రాష్ట్రాల్లోనే అత్యంత రాజకీయ నాయకుడిగా పేరుపొందిన పరిటాల కుటుంబం ఏరియాలోనే ఇలా ంటి సంఘటన జరిగినప్పటికీ ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మగాని ధర్మవరం టిడిపి ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ గాని ఈ దుర్ఘటపైన నోరు విప్పకపో వడం వెనుక అంత ర్యం ఏమిటని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో కామ్రేడ్ అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా కోశాధికారి రాయు డు, ఈ కార్యక్రమంలో అరుణోదయ సంస్కృతి సమైక్య మండల కార్యదర్శి కామ్రేడ్ రాజేష్ కూడేరు మండలం కామ్రేడ్ లక్ష్మమ్మ కాలనీ ప్రజలు చిన్నపిల్లలు పెద్ద ఎత్తున పాల్గొని కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించడం జరిగింది.

# గార్లదిన్నెలో ప్రారంభమైన వేరుశనగ విత్తన కాయల పంపిణీ



వేరుశనగ విత్తన పంపిణీ చేస్తున్న మండల వ్యవసాయ అధికారి

గార్లదిన్నె జూన్ 10 ప్రభాతవార్త:

గార్లదిన్నె మండల కేంద్రంలోని మార్తాడు, కోటంక గ్రామాలలోని రైతు సేవా కేంద్రం నందు వ్యవసాయ అధికారి సోముశేఖర్ ఆధ్వర్యంలో మంగళవారం వేరుశనగ విత్తన కాయల పంపిణీ ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయఅధికారి మాట్లాడుతూ ఒక్కో బ్యాగ్ ధర 2790/ రూపాయలు,సబ్సిడీ ధర 1116/ రూపాయలు,1674/ రైతు చెల్లించాల్సి ఉంటుందన్నారు..ఇప్పటివరకు వరకు గార్లదిన్నె మండలంలో రైతు సేవా కేంద్రాలలో 462 మంది రైతులకు గాను 400 క్వింటాలు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు..అందులో 214 మంది రైతులుకు 180 క్వింటాలవేరుశనగ విత్తనాలను మంగళవారం పంపిణీ చేశారు..వేరుశనగ కాయలు కావాల్సిన రైతులకు భూమి పాస్ పుస్తకం, ఆధార్,ఫోన్ నెంబర్‌తో రైతు సేవా కేం ద్రాలకు వెళ్లి రిజిస్ట్రేషన్ చేస్కోని నగదు చెల్లించవలసిందిగా కోరా రు..ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ చల్లా నాగరాజు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ ఆవుల శ్రీనివాసులు, కె.వెంకటేష్ , పయ్యావుల సుబ్బారావు వార్డు మెంబర్, బి రాము వార్డు మెంబర్, కోటంక గ్రామంలో సర్పంచ్ లక్ష్మి గారు, యెర్రిస్వామి , రైతులు, విఏఏ నరేష్,హరిత ,ప్రణవి తదితరులు పాల్గొన్నారు..

# బాలికల ఉజ్వల భవిష్యత్తుకు కిశోరి వికాసం దోహదపడుతుంది

## - ముగిసిన కిశోరి వికాసం సమ్మర్ క్యాంప్



వ్యక్తిగత అంశాలపై అవగాహణ కల్పిస్తున్న దృశ్యం.

పామిడి, జూన్ 10 ప్రభాతవార్త

బాలికలు, మహిళల ఉజ్వల భవిష్యత్తుకు కిశోరి వికాసం ఎంతగానో దోహదపడుతుందని అంగన్‌వాడి కార్యకర్తలు భారతి, యశోద, జే.ఎల్.నారాయణమ్మ, త్రివేణిబాయి పేర్కొన్నారు. కౌమార బాలికల అభివృద్ధి కోసం గత నెల 2న ప్రారంభమైన కిశోరి వికాసం సమ్మర్ క్యాంప్ మంగళవారం పట్టణంలోని 4వ అంగన్‌వాడి కేంద్రం నందు ముగిసింది.

ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కిశోరి బాలికల వికాసంతోనే సమాజాభివృద్ధి మరింత సాధ్యం అవుతుందన్నారు. బాల్య వివాహాలు చట్ట విరుద్ధమని అందువల్ల ప్రతిఒక్కరూ బాల్య వివా హాల నిర్మూలనకు కృషి చేయాల్సి న అవసరం ఎంతైనావుందని తెలియజే స్తూ బాలికలకు సామాజిక, ఆరోగ్య, వ్యక్తిగత అంశాలపై అవగా హణ కల్పించారు. 3 ఏళ్ళు పూర్తైన చిన్నారులకు గురువారం అంగన్‌వాడి కేంద్రాల్లో అక్షరా బ్యాసం చేయించటం జరుగు తుందని వెల్లడించారు. అనంతరం 3 ఏళ్ళు పూర్తైన చిన్నారులను అంగన్‌వాడి కేంద్రాల్లో చేర్పించాలని ర్యాలీ చేపట్టారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడి ఆయా భూలక్ష్మి, కిశోరి బాలికలు వారి మాతృ మూర్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఓ.పెద్దన్న జన్మదిన వేడుకలు



పెద్దన్న పుట్టిన రోజు వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్

అనంతపురం న్యూటౌన్, జూన్ 10 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా కేంద్రంలో ఈరోజు జిల్లా రాష్ట్ర అవార్డుల గ్రహీత డాక్టర్ ఓ.పెద్దన్న అన్న పుట్టిన రోజు సందర్భంగా ఎంఆర్పిఎస్ విహెచ్పిఎస్ మహిళ అధ్యక్షురాలు జగ్గుల స్వతంత్ర కుమారి రాప్తాడు జయమ్మల ఆధ్వ ర్యంలో పెద్దన్నను శాలువా కప్పి పూల హారలతో ఘనంగ సన్మానిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..పెద్దన్న వికలాంగుల హక్కుల కోసం పోరాడుతూ సమాజంలో అన్యాయము జరిగిన పేదవర్గాల కోసం, రైతుల కోసం అన్యాయం జరిగిన మహిళల కోసం నిరంతము వారి పక్షాన నిలబడి పోరాటము చేసి ఎన్నో హక్కులు సాధించిన వ్యక్తిగా ప్రజలలో చెరగని ముద్ర వేసుకున్నా డన్నారు. అలాంటి వ్యక్తి నిండు నూరేళ్లు సుఖసం తోషాలతో ఉండాలని కోరుకుంటూనాము అని వారు అన్నారు ఈకార్యక్రమంలో వారితో పాటు ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రేకులకుంట రామాంజనేయులు, టీడీపీ సోషియల్ మీడియా ఇంచార్జి శింగనమల మొండిపోగుల యెర్రి స్వామి, ఎంజెఎఫ్ జిల్లా నాయకులు చకారీ ఎర్రిస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఆన్లైన్ గ్యాస్ పై మహిళలకు అవగాహన రావాలి

## - ఏ డి ఎఫ్ లింగమయ్య

అనంతపురం సప్తగిరి సర్కిల్ జూన్ 10 ప్రభాతవార్త

అనంతపురం జిల్లాలో కమర్షియల్ గ్యాస్ పైప్ లైన్ ద్వారా వచ్చే గ్యాస్ ఇళ్లలో వంటలు చేసుకుంటే మహిళలు అవగాహన పెంచుకోవాలని ఏడీఎఫ్ లింగమయ్య చెప్పారు. ఇప్పటికే అనేకమార్లు మహిళల్లో చైతన్యం రావడానికి అవగాహన కార్యక్రమం నిర్వహించా మన్నారు. ప్రైవేట్ కంపెనీల ద్వారా తక్కువ ఖర్చుతో నాణ్యమైన గ్యాస్ ను సరఫరా చేస్తున్న ప్రైవేట్ యాజమాన్యాలు ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకు న్నాయని ఆయన అన్నారు. అయితే ఇళ్లలో గ్యాస్ వినియోగించుకునే సమయంలో టీవీలు సెల్ ఫోన్లు మాట్లాడడం పైన ఎక్కువ దృష్టి మళ్లించకుండా వంట చేసుకునే సమయంలో వినియోగించుకుని పద్ధతిలోనే జాగ్రత్తగా వాడుకోవాలన్నారు. గ్యాస్ ఆన్ చేయడము టీవీలు చూడము సెల్ ఫోన్ మాట్లాడడం పైన దృష్టి మళ్లిస్తే ఆన్ చేసిన గ్యాస్ ఇంటిలోకి ప్రవేశించే అవకాశాలు ఉన్నాయని ఆయన అన్నారు. ఇళ్లలో లీక్ అయ్యే గ్యాస్ ద్వారా ప్రమాదం జరిగే కారణాలు ఎక్కువగా ఉన్నాయని అందుకే ఈ గ్యాస్ వాడకం పైన మహిళలు పూర్తిగా అవగాహన పెంచుకుంటే తక్కువ ఖర్చుకే గ్యాస్ సర ప రా అందుబాటులో ఉంటుందని ఆయన చెప్పారు.

# ముగిసిన కిశోర వికాస వేసవి శిక్షణ



కరపత్రాలను విడుదల చేస్తున్న అంగన్వాడి సిబ్బంది

శింగనమల, జూన్ 10 ప్రభాతవార్త

మండల పరిధిలోని అన్ని గ్రామ సచివాలయాలలో కిశోర వికాసం వేసవి సెలవులలో ప్రత్యేక అవగాహన సదస్సులు 11 నుంచి 18 సంవత్సరాల బాలికలకు ప్రతి మంగళ, శుక్రవారాల్లో జరుగుతోందన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని 4వ అంగన్వాడి కేంద్రంలో కిశోర వికాసం వేసవి శిక్షణ కార్యక్రమం ముగింపు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కిషోరి బాలికలు, తల్లిదండ్రులకు కిశోర వికాసం వేసవి శిక్షణ కార్యక్రమంలోని అన్ని విషయాలను వివరించారు. అనంతరం ఫ్లెక్సీ ఏర్పాటు చేసి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ ధనలక్ష్మి, మహిళా పోలీస్‌శిల్పా, ఏఎన్ఎం శైలజా, విఆర్ఓ ఎరితాత, అంగన్‌వాడీ కార్యకర్తలు భారతి, ప్రమీళ, ఆదిలక్ష్మి, రామాంజినమ్మ, రుషింగమ్మ, శ్రావణి, పుష్పవతి, మునిలక్ష్మి, కొల్లేశ్వరి, ఆయాలు, కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హిందూసామ్రాజ్య స్థాపన దినోత్సవం

శింగనమల, జూన్ 10 ప్రభాతవార్త

మంగళవారం మండల కేంద్రంలోని యువకులు పెద్ద ఎత్తున ఛత్రపతి శివాజీ హిందూసామ్రాజ్యం స్థాపించిన సందర్భంగా పెద్ద ఎత్తున బైకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రామస్వామి దేవాలయం నుంచి గ్రామంలోని అన్ని పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు.

# వేరుశనగ విత్తన కాయలు పంపిణీ



వేరుశనగ విత్తనకాయలను పంపిణీ చేస్తున్న దృశ్యం

నంబులపూలకుంట, జూన్ 10 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని స్థానిక రైతు సేవ కేంద్రంలో మంగళవారం వేరుశ నగ విత్తన కాయలు పంపిణీ కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా మండల కన్వీనర్ చంద్రశేఖర్ నాయుడు, సర్పంచ్ అంజినమ్మ, మండల వ్యవసాయ అధికారి వి.లోకేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో విత్తన కాయలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు రిజిస్ట్రేషన్ చేసుకున్న ప్రతి రైతుకు విత్తనకాయ పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి రైతు ఈ సబ్సిడీ కాయలను సద్వినియం చేసుకొని అధిక దిగుబడి పొందాలని తెలిపారు. ఇప్పటివరకు 1500 క్వింటాళ్లు నమోదు చేసుకున్నారని, మిగిలిన 1000 క్వింటాళ్ళు, ఇంకా నమోదు చేసుకొని రైతు లు 2 రోజుల్లో సమీప రైతు సేవ కేంద్రంలో నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కేశవరెడ్డి, కూటమి నాయకులు మౌలా, దండే రవి, గంగశేఖర్, రెడ్డప్ప, కృష్ణ రెడ్డి రైతు సేవ కేంద్రం సిబ్బంది యుగంధర్, ధనలక్ష్మి రైతులు పాల్గొన్నారు.

# వెబ్ ల్యాండ్ ఆధారంగా పంట రుణాలు మంజూరు చేయండి

## - జిల్లా రైతు సంఘం అధ్యక్షులు డి.చిన్నప్ప యాదవ్



కెనరాబ్యాంకు మేనేజర్‌కు వినతిపత్రం అందజేస్తున్న రైతు సంఘం నేతలు

శింగనమల, జూన్ 10 ప్రభాతవార్త

వెబ్ ల్యాండ్ ఆధారంగా రైతులకు పంట రుణాలు మంజూరు చేయాలని జిల్లా రైతు సంఘం అధ్యక్షులు డి.చిన్నప్ప యాదవ్ కెనరాబ్యాంకు అధికారులను డిమాండ్ చేశారు. మంగళవారం ఏపి రైతు సంఘం ఆధ్వర్యంలో శింగనమల కెనరాబ్యాంకు మేనేజర్ మధుసూధన్‌కు పంట రుణాలు సకాలంలో రెన్యూవల్ చేసి వడ్డీ రాయితీని అందించాలని కోరారు. రైతులు సాగు కోసం అధిక పెట్టుబడులు పెట్టి విత్తనాలు, ఎరువులు, పురుగుల మం దులు, కుటుంబ జీవన ఖర్చులు అధికమవుతున్నందున సరైన వర్షాలు కుర వక, పెట్టిన పెట్టుబడులు రాక అప్పులపాలై ఆత్మహత్యల వైపు మళ్లుతున్నారన్నారు. మరోపక్క బ్యాంకుల్లో రుణాలు తీసుకుని సకాలంలో చెల్లిం చలేక ఇబ్బందులు పడుతున్నారని అందువల్ల బ్యాంకులు సబ్సిడి రుణాలు పిఎంఇజిబి రుణాలు, పాడి పశువులకు, గొర్రెలకు, మేకలకు, చేనేత కార్మి కులకు, చేతివృత్తులకు సబ్సిడి రుణాలు మంజూరు చేయాలన్నారు. ము ఖ్యంగా కొన్ని ఇబ్బందుల వల్ల రైతులు సకాలంలో రుణాలను చెల్లించ లేని వారి అకౌంట్లను హోల్డ్‌లో పెట ్టడం, ఖాతాదారు లను ఇబ్బ ందులకు గురి చేయ డం, ఏపి రైతు సంఘం తరు పున తీవ్రంగా ఖండిస్తున్నా మన్నారు. జిల్లా రైతు సంఘం అధ్యక్షులు డి.చి న్నప్ప యాదవ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శింగన మల రైతు సంఘం నియోజ కవర్గ అధ్యక్షులు మధు యాదవ్, చేనేత కారి ్మక సంఘం మండల కార్యదర్శి చేనేత మధు, వ్యవ సాయ కార్మిక సంఘం మునిస్వామి, నార్పల రైతు సంఘం మండల కార్యదర్శి లలితమ్మ, జయరా మ్‌నాయక్, కుళ్లా యప్ప, కిష్టనాయక్, నల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకే జాబ్‌మేళా

## తెలుగుయువత అధ్యక్షులు కిరణ్



విలేకర్లతో మాట్లడుతున్న కిరణ్

బుక్కరాయసముద్రం జూన్ 10 ప్రభాతవార్త

నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకే పరిశ్రమలు తీసుకొచ్చి యువతకు ఉపాధి కల్పిస్తూన్న ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయ డు కే దక్కుతుందని తెలుగు యువత అధ్యక్షులు అన్నేరి కిరణ్ అన్నారు.మంగళవారం ఏర్పాటుచేసిన విలేకర్లతో మాట్లడుతూ రాష్ట్రంలో నిరుద్యోగుల సమస్యలను పరిష్కరిం చేందుకే కూటమి ప్రభుత్వం కృషిచేస్తుందన్నారు. రాష్ట్రనికి 50 కంపెనీలు తీసుకొచ్చి ప్రతి నియోజకవర్గంలో జాబ్ మేళా నిర్వహిస్తుట్లు తెలిపారు .ముఖ్యంగా శింగనమల నియోజకవర్గం ఎమ్మెల్యే బండారు శ్రావణీశ్రీ ఆదేశాలమేరకు నియోజక వర్గంలోని బుక్కరాయసముద్రం మండల పరిదిలోని కొర్రపాడు గురుకుల బాలికల పాఠశాలనందు 11వతేదిన ఏర్పాటుచేసిన జాబ్‌మేళాన్ని యువతి, యువకులు సద్వినియోగంచేసుకోవాలన్నారు.పదవ తరగతినుండి ఆ పైన చదువుకున్న వారందరు దరఖాస్తుచేసుకోవాలని తెలిపారు.

# జర్నలిస్టులకు భద్రత కల్పించలని సిఐ కి వినతి

## మీడియా కార్యాలయాల పై దాడిచేయడం సిగ్గుచేటు



సిఐ పుల్లయ్యకు వినతిపత్రం అందజేస్తున్న జర్నలిస్టులు

బుక్కరాయసముద్రం జూన్ 10 ప్రభాతవార్త

జర్నలిస్టుల పైన మీడియా కార్యాలయాల పైన కొందరు దాడి చేయడం హేయమైన చర్యఅని బుక్కరాయసముద్రం మండల జర్నలిస్టులు ఆవేదన వ్యక్తంచేశారు.మంగళవారం సిఐ పుల్లయ్యకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగ జర్నలిస్టులు మాట్లడుతూ గత కొంత కాలంగా కొన్ని రాజకీయ పార్టీలకు చెందిన వ్యక్తులు విలేకర్లపైన పత్రికా కార్యాలయాలపైన (సాక్షి) దాడిచేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం.ప్రజాస్వామ్యంలో ఫోర్త్ స్టేట్ అయిన మీడియా పై దాడిచేయడం,జర్నలిస్టులను అరెస్టుచేయడం పద్ధతికాదన్నారు. అవినీతి అక్రమాలను వెలికితీయడం పై ఆవేదన చెంది దాడికి దిగుతున్నారు.ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత పోలీసుల పై ఉన్నందున తక్షణమే సాక్షి కార్యాలయం పైన దాడిచేసిన వారి పై కఠినచర్యలుతీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో బుక్కరాయసముద్రం మండల జర్నలిస్టుల యూనియన్ అధ్యక్షులు సుబ్బిరెడ్డి(సాక్షి) ,ప్రధానకార్యదర్శి జి.నారాయణస్వామి(వార్త),మీడియా ప్రతినిధులు మునెప్ప సాక్షి శింగనమల ఆర్సి ఇన్‌చార్జ్,రాము(సాక్షిటీవి)పెద్దన్న (ప్రజాశక్తి) నారాయణస్వామి(అక్షర),శివ(సూర్యవెలుగు),హనుమంతు(యువతరం),కాశివిశ్వనాథ్‌రెడ్డి(మనస్సాక్షి) వెంకటేష్ (ఎస్‌టిడిఛానల్) తదితిరులు పాల్గొన్నారు.

# గొర్రెలకు నీలి నాలుక వ్యాధి రాకుండా టీకాలు

## - జిల్లా డివిజన్ ఉప సంచాలకులు వై.రమేష్‌రెడ్డి



గొర్రెలకు టీకాలు వేస్తున్న పశువైద్య సిబ్బంది

శింగనమల, జూన్ 10 ప్రభాతవార్త

మండల పరిధిలోని శివపురం గ్రామంలో మంగళవారం గొర్రెలకు నీలి నాలుక వ్యాధి రాకుండా టీకాలు వేసినట్లు జిల్లా డివిజన్ ఉప సంచాలకులు వై.రమేష్‌రెడ్డి, శింగనమల ప్రాంతీయ పశువైద్య శాల సహాయ సంచాలకులు డా.జి.పద్మనాభం పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాటాడుతూ.. ఈ నెల 1వ తేది నుంచి రాష్ట్ర వ్యాప్తంగా నీలి నాలుక వ్యాధి ప్రభావిత ప్రాంతాల్లో ఉన్న గొర్రెలకు మొదటి విడతగా టీకాలు వేయడం జరుగుతుందన్నారు. ఈ వ్యాధి ముఖ్యంగా నవంబర్, డిసెంబర్, జనవరి మాసాల్లో అధికంగా వచ్చే అవకాశం ఉంటుందని, కాని మారుతున్న వాతావరణ దృష్ట్యా ముందే వచ్చే అవకాశం ఉన్నటువంటి ప్రాంతాల్లో ఉన్న గొర్రెలకు టీకాలు వేయడం జరుగుతుందన్నారు. ఈ టీకాలు గొర్రెలకు నీలి నాలుక వ్యాధి రాకుండా కాపాడుతాయని, త్వరలో ప్రభుత్వం గొర్రెలన్నింటికీ నట్టల నివారణ మందులను సరఫరా చేయడం జరుగుతుందన్నారు. వీటన్నింటినీ గొర్రెల కాపర్లు వినియోగించుకుని గొర్రెల సంపదను అభివృద్ది పర్చుకోవాలని, గొర్రెల కాపర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో సలకంచెరువు పశువైద్యాధికారి డా.కిరణ్‌కుమార్‌రెడ్డి, అనిమల్ అస్బెండరీ అసిస్టెంట్ వరలక్ష్మి, హరికృష్ణ, సాయి, ఫయాజ్ బాషాలు పాల్గొన్నారు.

# విత్తన కాయలు. పంపిణీ

నల్లచెరువు జూన్ 10. ప్రభాతవార్త రాష్ట్ర ప్రభుత్వం రబి సీజన్లో సబ్సిడీలో రైతన్నలుకు అందించే వేరుశెనగ విత్తన కాయల పంపిణీ ప్రారంభోత్సవం మండల వ్యవసాయ అధికారిని భారతీ ఆధ్వర్యంలో మండల పరిధిలోని పి కొత్తపల్లి రైతు సేవ కేంద్రం వద్ద నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎంపీటీసీ కోనపల్లి రమణారెడ్డి. సర్పంచ్ సూరి లు విచ్చేసి రైతన్నలకు సబ్సిడీ విత్తన వేరుసెనుగ బ స్తాలను రైతన్నలకు అందజేశారు.

# ఉపాధిహామీ పథకంలో అమలవుతున్న వివిధ పనులను పర్యవేక్షించిన డ్వామా పీడీ

కూడేరు, జూన్ 10 ప్రభాతవార్త

మండల పరిధిలోని కడదరకు ంట గ్రామంలో చేపట్టినటువంటి పశువుల నీటి తొట్టెల పనులను, చోళసముద్రం గ్రామంలోని రైతు ఆదినారాయణ పొలంలో చేపట్టిన ఫారంఫండ్ పనిని, జల్లిపల్లి నందు రైతు కమ్మర పెద్దక్క పొలంలో చేపట్టిన ఫారం పాండ్ పనిని డ్వామా పిడి సలీం భాషా, ఉరవకొండ క్లస్టర్ ఏపీడి విజయ్ కుమార్ లు క్షేత్రస్థాయిలో అమలవుతున్న ఉపాధి హామీ పథకం పనులను సుడిగాలి పర్యటన నేపథ్యంలో పర్యవేక్షించడం జరిగింది. అందులో భాగంగా రైతుల్ని వారు చేపట్టిన పనులను వాటి వలన వచ్చే ఉపయోగాల్ని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎపిఓ పోలేరయ్య ,రాజేష్ కుమార్ సాంకేతిక సహాయకులు అనిల్ కుమార్, కోమల సంబంధిత గ్రామపంచాయతీ క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

# ఆటో అదుపు తప్పి పల్టీ మహిళ మృతి...

కూడేరు, జూన్ 10 ప్రభాతవార్త

కూడేరు మండలం జల్లిపల్లి గ్రామపంచాయతీ నందు ఆటో అదుపుతప్పి పల్టీ పడడంతో శివవేణి అనే మహిళ (28) మృతి చెందింది. భర్త ఆటో డ్రైవర్ ఆనంద్, కొడుకు విక్రమ్‌కు తీవ్రంగా గాయపడ్డారు. వీరు అనంతపురం మూడవ రోడ్‌కు చెందిన వాళ్లు. అనంతపురంలో వికలాంగుల సమా వేశం నిర్వహించుకుని పెన్నోబులంకు పోయి తిరిగి వస్తు ండగా జల్లిపల్లి దగ్గర ఎనుము అడ్డం రావడంతో ఆటో అదుపు తప్పి ప్రమాదం జరిగినట్లు కూడేరు సిఐ రాజు తెలిపారు.

**CHANGE OF NAME**

PENUJURI SURYAPRAKASAM GUPTA (OLD NAME) S/O PENUJURI SUBBIAH SETTY, H.NO: 1-557, DHARMAVARAM ROAD, KOTHACHERUVU-515134 (A.P). I HAVE CHANGED MY NAME FROM PENUJURI SURYAPRAKASAM GUPTA (OLD NAME) TO **PENUJURU SURYA PRAKASH GUPTA** (NEW NAME) HENCEFORTH I AM BEING CALLED **PENUJURU SURYA PRAKASH GUPTA** (NEW NAME) FOR ALL PURPOSES.

## రైతులకు విత్తన వేరుశెనగ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు , మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

మడకశిర టౌన్ జూన్ 10 ప్రభాతవార్త,

మడకశిర మండల పరిధిలోని బుల్లసముద్రం గ్రామ సచివాలయం లో వ్యవసాయ రైతుల ఉపయోగం కోసం డ్రోన్ పరికరాలను ఎమ్మెల్యే రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి చేతుల మీదుగా ప్రారంభించారు, మంగళవారం మడకశిర మండలం బుల్లసముద్రం గ్రామ సచివాలయం నందు రైతులకు విత్తన వేరుశెనగ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు , మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పాల్గొని, రాష్ట్రవ్యాప్తంగా రైతులకు ప్రభుత్వం రాయితీలో వేరుశనగ పంపిణీ చేస్తుందని ఈ అవకాశాన్ని నియోజకవర్గంలోని గ్రామ సచివాలయాలలో సకాలంలో రైతులందరూ నమోదు చేసుకొని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామిలు మాట్లాడుతూ :రైతులకు వ్యవసాయ అవసరాల కోసం నూతనంగా మంజూరు చేసిన డ్రోన్‌ను ప్రారంభించమన్నారు. వ్యవసాయ రంగంలో సాంకేతిక పరిజ్ఞానంతో అందిపుచ్చుకోవాలని సదుద్దేశంతో కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబులు ముందు చూపుతో రైతులకు తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణంలో వ్యవసాయ పనులు చేపట్టే విధంగా రైతులకు ఎక్కువ ఖర్చులు లేకుండా వ్యవసాయం చేసే విధంగా నూతనంగా పరికరాలను ప్రభుత్వ రాయితీ లో మినీ ట్రాక్టర్,డ్రోన్, వ్యవ సాయ పరికరాలు ఇస్తున్నా రన్నరు. రైతులు సద్వినియోగం చేసు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ ,క్లస్టర్ ఇంచార్జ్ నాగరాజు, మాజీ సర్పంచ్ జైపాల్, పాండురంగప్ప, చంద్రశేఖర్, డీలర్ నరసే గౌడ్, చివాల యం సిబ్బంది, జనసేన బిజెపి టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు,



విత్తన వేరుచెనగన కాయల బస్తాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

## కౌన్సిల్ సమావేశం వల్ల ఎటువంటి ఉపయోగం లేదు

### అధికారుల పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర

పుట్టపర్తి టౌన్, జూన్ 10, ప్రభాతవార్త

పుట్టపర్తి మున్సిపల్ కౌన్సిల్ సర్వసభ్య సమావేశం జరపడం వల్ల ఎటువంటి ఉపయోగం లేదని, అధికారులు బాధ్యతారహితంగా ప్రవర్తించడంపై ఎమ్మెల్యే పల్లె సింధూర ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం పుట్టపర్తి మున్సిపల్ చైర్ పర్సన్ తుంగ ఓబులపతి అధ్యక్షతన అత్యవసర కౌన్సిల్ సమావేశం జరిగింది. అధికారులు కౌన్సిల్ సమావేశంలో తీర్మానించిన వాటిని అమలు చేయకుండా, తమకు ఇష్టం ఉన్న బిల్లులు చేసుకుంటూ ఇస్తారాజ్యంగా వ్యవహరిస్తున్నారని పలువురు కౌన్సిలర్లు ఎమ్మెల్యే ఎదుట ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ వీధులలో తాగునీటి సమస్య తో పాటు వీధి దీపాలు వెలగడం లేదని, వీధులు అపరిశుభ్రంగా ఉన్నాయని, రహ దారులపై డ్రైనేజీ నీరు ప్రవహిస్తుందని తదితర సమస్యలను గత నాలుగు సమావేశాల నుంచి అధికారుల దృష్టికి తెస్తున్నప్పటికీ వాటిని పరిష్కరించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని పలువురు కౌన్సిలర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు.

అధికారులు మాట కార్మికులు వినడం లేదని, మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాలలో చెత్తాచెదారం తొలగించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారంటూ అసహనం వ్యక్తం చేశారు. సర్వ సభ్య సమావేశంలో తాము అడిగే ప్రశ్నలకు జవాబులు చెప్పకుండా, సమావేశం అనంతరం తీర్మానాలు చేసుకుంటూ బిల్లులు చేసుకుంటున్నారని, అలాంటప్పుడు ఈ కౌన్సిల్ ఎందుకని ప్రశ్నించారు. మున్సిపల్ చైర్మన్ తో పాటు అన్ని శాఖల అధికారులపై కౌన్సిలర్లు ఆగ్రహం వ్యక్తం చేయడంతో స్పందించిన ఎమ్మెల్యే పల్లె సింధూర పనిచేసే అధికారులు మాత్రమే ఇక్కడ ఉండాలని, ఇష్టం లేకపోతే ఇక్కడి నుంచి వెళ్ళిపోవచ్చునని సూచించారు. మున్సిపాలిటీకి మంజూరైన నిధులను సరైన సమయంలో ఖర్చు చేయకపోవడంతో రెండు కోట్లకు పైగా నిధులు వెనక్కి వెళ్ళగా, సంబంధిత ఇంజనీర్ అధికారిపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. నాలుగు సమావేశాల నుంచి అభివృద్ధి పనులకు సంబంధించిన నివేదిక తయారు చేయాలని సూచించి నప్పటికీ ఎందుకు స్పందించడం లేదని, మంజూరు అయిన నిధులు వెనక్కి వెళ్లడం వల్ల ఎవరికి ప్రయోజనం అంటూ అధికారులపై అసంతృప్తి వ్యక్తం చేశారు. శ్రీ సత్య సాయి బాబా శత జయంతి వేడుకలకు మన దేశంతో పాటు దేశ విదేశాల నుంచి దాదాపు పది లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని, ప్రధానమంత్రి, ముఖ్య మంత్రులతోపాటు పలువురు కేంద్ర మంత్రులు వచ్చే అవకా శం ఉన్నందున, అందుకు అవసరమైన అభివృద్ధి ప్రణాళి కను తయారు చేయా లని తాను సూచించిన ప్పటికీ, అధికారులు ముందస్తు ప్రణా ళిక తయారు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. బాబా శతజ యంతి వేడుకలకు దాదాపు 100 కోట్ల రూపా యల నిధులు వచ్చే అవకాశం ఉందని, వాటిని సమర్థవం తంగా ఖర్చు చేసి జయంతి వేడుకలను ఆర్భాటంగా నిర్వహి ంచాల్సిన సమయంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తునడంపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపా లిటీలో చెత్త తొలగింపు విషయంలో సానిటరీ అధికారికి మేమో ఇవ్వాలని సూచించారు. గతంలో సానిటరీ అధికారిగా బాగా పనిచేసిన శివయ్య నేడు ఎందుకు పనిచేయడం లేదని ఎమ్మెల్యే ప్రశ్నించారు. ప్రతి నెల 15వ తేదీ పుట్టపర్తి మున్సిపల్ సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరుగుతుందని, అధికారులు బాధ్య తతో పనిచేసి పుట్టపర్తి అభివృద్ధికి కృషి చేయాలన్నారు. నేడు జరిగిన అత్యవసర సర్వసభ్య సమావేశం వల్ల ఎటువంటి ఉపయోగం కనిపించడం లేదని, వారం రోజుల తర్వాత తిరిగి సమావేశం ఏర్పాటు చేయాలని, ఆ సమయానికి అధికారులు తమ ప్రణాళికతో సమావేశానికి రావాలన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధికి చైర్మన్ గా మీరు ఎందుకు చొరవ తీసుకోలేదని చైర్మన్ ఓబులపతిని ఎమ్మెల్యే ప్రశ్నించారు. ఈ సందర్భంగా పలువురు కౌన్సిలర్లు చైర్మన్‌తో పాటు అధికారుల తీరుపై ఎమ్మెల్యేకు ఫిర్యాదులు చేస్తూ, వీరి పనితీరు వల్ల తాము వార్డులలో ప్రజలనుంచి విమర్శలు ఎదుర్కొంటున్నామన్నారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ క్రాంతికుమార్ మాట్లాడుతూ పది రోజుల క్రితం తాను పుట్టపర్తి కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించానని, మున్సిపల్ అధికారులు, కౌన్సిల్ సభ్యుల సహకారంతో మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. మున్సిపాలిటీ పరిధిలో ఎక్కడ సమస్య ఉన్న సభ్యులు గాని ప్రజలు కానీ తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

## కిషోర వికాసం వేసవి ప్రత్యేక కార్యక్రమాల ముగింపు

అనంతపురం కల్చరల్, జూన్ 10 ప్రభాతవార్త

కిషోర్ వికాసం వేసవి ప్రత్యేక కార్యక్రమాల ముగింపు సందర్భంగా స్థానిక రాచపల్లి గ్రామము హిందూపూర్ ప్రాజెక్ట్‌లో కిషోర్ వికాసం వేసవి ప్రత్యేక కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా స్థానిక సూపర్వైజర్ మాట్లాడుతూ.. మే 2 నుంచి జూన్ 10వరకు ఈ కిషోర్ వికాసం సమ్మర్ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించామని అందులో భాగంగా 11 ఏళ్ల నుంచి 18 ఏళ్ల వరకు బాలబాలికలకు ప్రతి మంగళ, శుక్రవారాల్లో ఈ కిషోర్ వికాసం సమ్మర్ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించామన్నారు. అందులో భాగంగా మంగళవారర కిషోర్ వికాసం సమ్మర్ క్యాంపైన్లు భాగంగా పిల్లలకు, వారి తల్లిదండ్రులకు అవగాహన సదస్సు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్ర మానికి జిల్లా బాలల పరిరక్షణ విభాగం నుండి ముఖ్యఅతిథిగా పాల్గొన్న శి.లక్ష్మిప్రసన్న అవుట్ రీచ్ వర్కర్ మాట్లాడుతూ..బాల్య వివాహాలు, పిల్లల హక్కులు గురించి వివరించారు. అలాగే తల్లిదండ్రులకు కూడా ప్రస్తుతం జరుగుతున్న పిల్లలపై దాడుల గురించి, జాగ్రత్తల గురించి వివరిం చారు. పిల్లలకు సంబంధించి చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 గురించి వివరించారు. పిల్లలకు పెద్దలకు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ సుమప్రియా, ఏఎన్ఎం, వివో లీడర్స్ అంగన్వాడీ టీచర్స్ అరుణ, త్రిలోక మాత అంగన్వాడి హెల్పర్స్ పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం



తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్న సూపర్‌వైజర్లు

## మహిళలను కించపరిచిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలి పల్లె సింధూర రెడ్డి

పుట్టపర్తి టౌన్ జూన్ 10 ప్రభాతవార్త

అమరావతి రాజధాని రైతులను కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేయడం దుర్మార్గమని శాసనసభ్యులు పల్లె సింధూర రెడ్డి విమర్శించారు. మంగళవారం మహిళలను కించపరిచే వారిని శిక్షించాలని తెలుగు మహిళలు నాయకులు ర్యాలీని ఎమ్మెల్యే ప్రారంభించి పాల్గొన్నారు. ఈ ర్యాలీ స్థానిక హనుమాన్ సర్కిల్ నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు కొనసాగించి అక్కడ మానవహారం ఏర్పడి సాక్షి డౌన్ డౌన్ మహిళలను కించపరిచిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని మహిళలు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రతి మహిళను తమ ఇంటి ఆడబిడ్డల చూసుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

రాజధాని మహిళలను కించపరిచే విధంగా వేశ్యల రాజధాని అని సాక్షి పత్రిక టీవీ ఛానల్ లో ప్రసారాలు చూసి రాష్ట్ర మహిళలు అందరినీ అవమానపరిచారన్నారు. అలాంటి సాక్షి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జగన్ సతీమణి భారతి కూడా ఒక మహిళే కదా అనే విషయం గుర్తు పెట్టుకోవాలన్నారు. నోరు ఉందని మహిళలను కించపరిచే విధంగా మాట్లాడడం మంచిది కాదని హితవు పలికారు. ఇప్పటికైనా సాక్షి యాజమాన్యం తోపాటు టీవీ చర్చలలో పాల్గొన్న ఆ పాత్రికేయులు ఇద్దరు అమరావతి చుట్టుప క్కల ఉన్న మహిళలకు క్షమాప ణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అనంతరం పట్టణ పోలీస్ స్టేషన్ లో మహిళలు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ పట్టణ కన్వీనర్ రామాంజనేయులు, మాజీ జెడ్పిటిసి చెన్నకే శవులు, మాజీ మున్సిపల్ చైర్మన్ బెస్త చలపతి, జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, కేశవ నాయుడు, బేకరీ నాయుడు, దయ్యాల ఉమాపతి, మహిళా కార్య కర్తలు పద్మ, ఆయుష, భాగ్య, మాబు, ప్రతిభ, సాయి లీల, జ్యోతి, స్నేహ లత, లక్ష్మీ కుమారి, రాధవ మ్మ, బుక్కపట్నం మాజీ సర్పం చ్ యశోద పలువురు మహిళలు పాల్గొన్నారు.



ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే

## రేపటి నుండి మోగనున్న బడి గంట...!

### నేటితో ముగిసిన వేసవి సెలవులు - బదిలీల కౌన్సిలింగ్‌లో ప్రైమరీ స్కూల్స్ టీచర్లు

అనంతపురం న్యూటౌన్, జూన్ 10 ప్రభాతవార్త

వేసవి సెలవులు ముగియడంతో గురువారం నుండి బడి గంటలు మోగనున్నాయి. కానీ పాఠశాలలు పునఃప్రారంభం రోజు పాఠశాలల్లో ఉండాల్సిన మండల ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు బదిలీల కౌన్సిలింగ్‌లో ఉన్నారు. అయితే ఆ రోజు పాఠశాలలు ఎలా ఓపెన్ అవుతాయన్నది సందిగ్ధం నెలకొంది. 2025-26 నూతన విద్యా సంవత్సరం ఈనెల 12 నుండి ప్రారంభం కానుంది. అనంతపురం జిల్లా వ్యాప్తంగా దాదాపు 2400 ప్రభుత్వ పాఠశాలున్నాయి. అందులో దాదాపు 8 వేల మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. వేసవి సెలవులు ప్రారంభం అయినప్పటీ నుండి టీచర్ల టీచర్ల పదోన్నతులు, బదిలీల ప్రక్రియ ప్రారంభం అయ్యింది. ప్రస్తుతం కూడా మంగళవారం సాయంత్రం నుండి ఎస్జీటీ టీచర్ల బదిలీ కౌన్సిలింగ్ మాన్యువల్‌గా ప్రారంభం అయ్యింది. ఆ ప్రక్రియ ఇంకా రెండు లేదా మూడు రోజులు కొనసాగే అవకాశం వుంది. అయితే గురువారం నుండి పాఠశాలలు పునఃప్రారంభం కానున్నాయి. ఇప్పటికే గ్రేడ్-2 హెచ్ఎం, స్కూల్ అసిస్టెంట్ పదోన్నతులు పూర్తి అయ్యాయి. ఎస్జీటీ టీచర్ల మాన్యువల్ బదిలీ కౌన్సిలింగ్ అనంతపురం నగర శివారుం పంగల్ రోడ్డులోని ఆర్డీటీ ఆడిటోరియంలో కొనసాగుతున్నాయి. వేసవి సెలవుల్లో విద్యార్థులు వారి వారి స్వగ్రామాలకు వెళ్లి కుటుంబ సభ్యులతో గడిపారు. బడి తలుపులు తెరిచే సమయం రావడంతో సొంత ఇళ్లకు చేరుకుంటున్నారు. ఇక తల్లిదండ్రులు కూడా తమ పిల్లలకు కావాల్సి విద్యా సమా గ్రిని కొనుగోలు చేయడంలో బిజీగా ఉనా న్నరు. అయితే ఒక వైపు ప్రైమరీ స్కూల్స్ టీచర్లకు బదిలీల కౌన్సిలింగ్ జరుగుతుంది. మరొక వైపు గురువారం నుండి బడి గంటలు మోగాల్సి వుంది. ఈ నేపథ్యంలో ఆ రోజు ప్రైమరీ స్కూల్స్ ఎలా పునఃప్రారంభం అవుతాయన్నది విద్యార్థులు, తల్లిదండ్రుల్లో సందిగ్ధం నెలకొంది.

**ఏప్రిల్ 1 నుండి జూనియర్ కళాశాలలు పునః ప్రారంభం ః**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఇంటర్ మ్రీడియట్ విద్యలో ప్రత్యేక మార్పులను తీసుకువచ్చింది. ఇంటర్మీడియట్ విద్యా సంవత్సరాన్ని ఏప్రిల్ 1 నుండి ప్రారంభించింది. అదే రోజు నుండి జూనియర్ కళాశాలలు పునఃప్రారంభం అయ్యాయి. అదే నెల 23వ తేదీ వరకు జూనియర్ కళాశాలలు కొనసాగాయి. తర్వాత 24 నుండి జూన్ 1 వరకు వేసవి సెలవులను ప్రకటించింది. తిరిగి జూన్ 2 నుండి జూనియర్ కళాశాలలు ప్రారంభం అయ్యాయి. జిల్లా వ్యాప్తంగా 23 ప్రభుత్వ, 2 ఎయిడెడ్ జూనియర్ కళాశాలలున్నాయి.

**పునఃప్రారంభం కానున్నన ప్రభుత్వ హాస్టల్స్ః**

నూతన విద్యా సంవత్సరం పునఃప్రారంభం అయ్యే రోజు నుండి ప్రభుత్వ హాస్టల్స్ కూడా పునఃప్రారంభం కానున్నాయి. ఇప్పటికే కళాశాలల హాస్టల్స్ ప్రారంభం అయ్యాయి. ఇక ప్రీ మెట్రిక్ హాస్టల్స్ కూడా గురువారం నుండి ప్రారంభం కానున్నాయి. జిల్లాలో ఎస్సీ-51, ఎస్టీ-5, బీసీ-55 హాస్టల్స్ ఉన్నాయి. ఇందులో 3వ తరగతి నుండి ఇంటర్, డిగ్రీ, ఆపై ఉన్నత చదువులు చదువుకోవడానికి విద్యార్థులకు వసతి కల్పించనున్నారు. ప్రతి హాస్టల్‌కు వంద అడ్మిషన్లకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. అందులో సగానికి పైగా హాస్టల్స్‌లో గత కొన్ని ఏళ్లుగా వంద శాతం అడ్మిషన్లు భర్తీ కావడం లేదు. అందుకు ఆయా హాస్టల్స్ వార్డెన్ల నిర్లక్ష్యం చాలానే వుంది. ప్రస్తుతం ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధతో రూ. కోట్లాది రుపాయిలతో ప్రభుత్వ భవనాల్లోని హాస్టల్స్‌లో మరమత్తులు కల్పించి నూతన భవనాలుగా తయారు చేశారు. కానీ ఈ సారైనా ఆయా హాస్టల్స్ వార్డెన్లు నిర్లక్ష్యం వీడి వంద శాతం అడ్మిషన్లను భర్తీ చేయడానికి కనీసం జాబ్‌చార్ట్ ప్రకారంగా అయినా ప్రయత్నాలు చేస్తారా? లేదా? అనన్నది తెలియాల్సి వుంది. అడ్మిషన్లు భర్తీపై ఉన్నతాధికారులు కూడా శ్రద్ధ పెట్టాల్సిన అవసరం చాలా వుంది.

12 నుండి పాఠశాలలు పునఃప్రారంభంః డీఈవో ఎం.ప్రసాద్ బాబు 2025-26 నూతన విద్యా సంవత్సరం ఈనెల 12వ తేదీ నుండి ప్రారంభం కానుంది. అదే రోజు పాఠశాలలు పునఃప్రారంభం కాను న్నాయి. గ్రేడ్-2 హెచ్ఎం, స్కూల్ అసిస్టెంట్ పదోన్నతులు పూర్తి చేశాము. ఇక ఎస్జీటీ టీచర్లకు మాన్యువల్‌గా కౌన్సిలింగ్ నిర్వహించి బదిలీలు నిర్వహిస్తున్నాము. ఎస్జీటీలు కౌన్సిలింగ్‌లో ఉన్నందున ప్రైమరీ స్కూల్స్‌ను ఆయా మండల ఎంఈవోలు ఓపెన్ చేయిం చేలా ఆదేశాలు ఇస్తాం. నూతన విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటాం.

## చెరువుల మరమ్మతులు, పునర్నిర్మాణ పనులు వేగవంతం చేయండి

### - అవసరమైన పనులకు వెంటనే అంచనాలు సిద్ధం చేయండి - జలవనరుల శాఖ అధికారులకు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశం - క్యాంప్ కార్యాలయంలో అధికారులతో ఎమ్మెల్యే సునీత సమావేశం ఎరూరు ప్రాజెక్టు, జైకా నిధుల గురించి ప్రత్యేకంగా చర్చ

అనంతపురం, జూన్ 10 ప్రభాతవార్త బ్యూరో

నియోజకవర్గ పరిధిలోని చెరువుల మరమ్మతులు, పునర్నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జలవనరుల శాఖ అధికారులను ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో రాప్తాడు నియోజకవర్గంలోని అనంతపురం, ధర్మవరం డివిజన్లకు సంబంధించిన జలవనరుల శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ప్రపంచబ్యాంక్ నిధులతో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, చెరువుల మరమ్మతులు, పునర్నిర్మాణం, పునరుద్ధరణ కోసం అంచనాలు తయారు చేయడం వంటి వాటి గురించి చర్చించారు. ఈ సందర్భంగా చెరువుల పరిస్థితి గురించి అధికారులు ఎమ్మెల్యే సునీతకు వివరించారు. పేరూరు ప్రాజెక్ట్ అభివృద్ధిలో భాగంగా గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం హయాంలో మంజూరైన 22కోట్ల జైకా నిధులు వినియోగం, వివరాలు, బ్యాలెన్స్ 6కోట్ల నిధులు వినియోగం గురించి కూడా చర్చించారు. పేరూరు ప్రాజెక్ట్ గేట్ల మరమ్మత్తులకోసం మంజూరైన 1.21 కోట్ల నిధులు ఎంతవరకు వినియోగించారని ఆరా తీశారు. భారీ వర్షాలకు తెగిన కనగానపల్లి చెరువు నిర్మాణం, జీడిపల్లి రిజర్వాయర్ నుంచి పేరూరు డ్యాంకు సాగునీరు అందించే పరిటాల రవీంద్ర సాగునీటి కాలువ దుబ్బార్లపల్లి దగ్గర నుంచి నసనకోట చెరువుకు నీళ్లు ఇవ్వడానికి కాలువ త్రవ్వకం కోసం సర్వే నివేదిక వంటి వాటిపై కూడా ఆరా తీశారు. రామగిరి, కనగానపల్లి, రాప్తాడు మండలాలలో ప్రవహించే పండమేరు వాగుపై నెమలివరం దగ్గర అవసరం ఉన్నచోట చెక్ డ్యాంలు నిర్మాణం గురించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. నడిమి వంక పరిధిలో రక్షణ గోడ నిర్మాణం గురించి చర్చించారు. రాప్తాడు నియోజకవర్గంలోని 32 చిన్న నీటిపారుదల చెరువుల మరమ్మతులు, పునర్నిర్మాణం, పునరుద్ధరణ కోసం ఆర్ఆర్ఆర్ స్కీమ్ కింద 19 కోట్లతో ఎస్టిమేట్స్ పంపా మని అధికారులు వివరించారు. 7.50 కోట్ల ఎపిఐఐటిపి నిధుల నుంచి మంజూరైన గొందిరెడ్డిపల్లి, బొమ్మేపర్తి, కందు కూరు, మదిగుబ్బ, బియాలేరు చెరువుల మరమ్మతులు గురించి చర్చించారు. వర్షాకాలం నేపథ్యంలో చెరువుల పటిష్టత గురించి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉండాలన్నారు. అవసరమైన వాటికి అంచనాలు సిద్ధం చేస్తే.. సంబంధిత మంత్రి దృష్టికి తీసుకెళ్లి పనులు చేపట్టేలా చేస్తామని ఎమ్మెల్యే సునీత అన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

## నేడు మహిళా కమీషన్ చైర్‌పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ రాక

అనంతపురం కలెక్టరేట్, జూన్ 10 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ మహిళా కమీషన్ చైర్‌పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ అనంతపురం జిల్లాలో రెండు రోజుల పర్యటనకు రానున్నట్లు ఐసిడిఎస్ పిడి నాగమణి మంగళవారం తెలిపారు. బుధ, గురువారాల్లో ఆమె అనంతపురం జిల్లాలో పర్యటించనున్నట్లు వివరించారు. బుధవారం రాత్రి 7.30 గంటలకు అనంతపురం ఆర్అండ్‌బి అతిథి గృహానికి ఆమె చేరుకుంటారు. 8 గంటల నుండి అక్కడే విశ్రాంతి తీసుకుంటారు. గురువారం ఉదయం 9 గంటలకు ఆర్అండ్‌బి అతిథి గృహంలో ప్రెస్ మీట్ నిర్వహిస్తారు.

10 గంటలకు స్థానిక ప్రభుత్వాసుపత్రి ఆవరణలోని సఖి సెంటర్ ను సందర్శిస్తారు. అక్కడ ఆశ్రయం పొందుతున్న మైనర్ బాలికను పరామర్శిస్తారు. దారుణ హత్యకు గురైన ఇంటర్ విద్యార్థిని తన్మయి కుటుంబాన్ని 11 గంటలకు సంద ర్శించి ఆమె తల్లిదండ్రులను పరామర్శిస్తారని ఐసిడిఎస్ పిడి నాగ మణి తెలిపారు. తిరిగి మధ్యాహ్నం 12 గంటలకు అతిథి గృహానికి చేరు కుంటారు. 12.30 గంటలకు భోజనం చేసి, 2 గంటలకు కడప జిల్లా ప్రొద్దుటూరుకు రోడ్డు మార్గంలో బయలుదేరి వెళతారని పిడి వెల్లడించారు.



డాక్టర్ రాయపాటి శైలజ

## సాక్షిపై ప్రజా సంఘాల నిరసనాగ్రహం

### - అమరావతి ప్రాంత మహిళలపై అనుచితవ్యాఖ్యల పట్ల నిరసన

అనంతపురం కలెక్టరేట్, జూన్ 10 ప్రభాతవార్త

అమరావతి ప్రాంత మహిళలపై అనుచిత వ్యాఖ్యల నేపథ్యంలో సాక్షికి వ్యతిరేకంగా నిరసనాగ్రహాలు కొనసాగుతున్నాయి. అనంతపురంలో ప్రజా సంఘాలు, తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమం పెద్ద ఎత్తున సాగింది. నగరంలోని టవర్ క్లాక్ వద్ద నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ఈ ప్రదర్శన నిర్వహించారు. అమరావతి వేశ్యల రాజధాని అంటూ సాక్షి డిబేట్లో విశ్లేషకుడు కృష్ణంరాజు చేసిన వ్యాఖ్యల మీద తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. సభ్యతా సంస్కారం లేని ఒక వ్యక్తి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తుంటే సీనియర్ జర్నలిస్టుగా ఉన్న కొమ్మినేని శ్రీనివాసరావు ఎందుకు ఖండించలేదని నిలదీశారు. కొమ్మినేని శ్రీని వాసరావుని అరెస్టు చేసిన విధంగానే కృష్ణంరాజును కూడా వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. మరోవైపు ఈ వ్యాఖ్యలపై సాక్షి పత్రిక నడుపుతున్న భారతీరెడ్డితో పాటు జగన్‌రెడ్డిలు కూడా క్షమాపణ చెప్పాలన్నారు. అమరావతి ప్రాంతం మీద మొదటి నుండి ఏదో ఒక రకంగా కుట్రలు పన్నుతున్నారని ఇప్పుడు ఏకంగా మహిళలను కించపరిచే విధంగా ఇలాంటి వ్యాఖ్యలు చేయడం పైశాచికానందానికి నిదర్శనం అన్నారు. దేవతల రాజధానిగా గుర్తింపు పొందిన అమరావతిని ఈ స్థాయిలో కించపరుస్తున్నారంటే వీరికి సభ్యత సంస్కారం వుందా అని నిలదీశారు. వెంటనే సాక్షి పత్రికను, టీవీని రెండు రాష్ట్రాల్లో బ్యాన్ చేయాలని మహిళా నేతలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, తెలుగు మహిళలు, విద్యార్థి సంఘాలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న దృశ్యం

## పర్యాటక కేంద్రాల్లో యోగాపై అవగాహన

### - జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ - లేపాక్షి ఆలయం ఆవరణలో యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొని యోగాసనాలు వేసిన కలెక్టర్

లేపాక్షి, జూన్ 10 ప్రభాతవార్త

ప్రతి ఒక్కరూ యోగాసనాలు వేయాలని, యోగాసనాలతో శారీరక రుగ్మతలు దూరమవుతాయని జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ అన్నారు. మంగళవారం ప్రముఖ పర్యాటక కేంద్రం లేపాక్షి ఆలయం ప్రాంగణంలో పర్యాటకశాఖ యోగాదినోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యోగాతో శారీరక రుగ్మతలు దూరమవుతాయన్నారు. అలాగే మనసు ప్రశాంతంగా, ఆరోగ్యంగా వుండాలంటే యోగాసనాలు వేయాలన్నారు. ప్రతీ రోజు యోగా చేసుకోవాలని పిలుపునిచ్చారు.

ఇంటి వద్ద లేదా పార్కు వద్ద ప్రతీ రోజు యోగాసనాలు వేసుకోవచ్చున్నారు. ఈనెల 21వ తేదీన విశాఖపట్ట ణంలో నిర్వహించనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవంలో ప్రధాన మంత్రి నరేంద్రమోడి పాల్గొ ననున్న కార్యక్రమంలో 5 లక్షల మందితో యోగా నిర్వహించనున్నట్లు వివరించారు. మే 21వ తేదీన పుట్టపర్తి నుండి నుండి యోగాంధ్ర ప్రారంభించడం జరిగిందని, ఇటీవల చారిత్రక ప్రదేశమైన పుట్టపర్తిలో 2 వేల మందితో యోగా సనాలు చేయించి నట్లు వివరించారు. కదిరిలో దాదాపు 3 వేల మందితో యోగ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా మంగళవారం లేపాక్షి పర్యాటక ప్రదేశం లో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ప్రతి పర్యాటక కేంద్రం లో పెద్దసంఖ్యలో ప్రజలు యోగా కార్యక్రమంలో పాల్గొనేలా ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు, స్థానిక ప్రజలను ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం చేసేలా అన్ని శాఖల అధికారులందరూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ ఆనందకుమార్, పర్యాటక శాఖ అధికారి, డిఆర్‌డిఏ పిడి నరసయ్య, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య, తహశీల్దార్ సౌజన్యలక్ష్మి, ఎంపిడిఓ నరసింహమూర్తి, యోగా గురువు శ్రీనివాస్‌రెడ్డి, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు, ప్రజలు, దేవస్థానం అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



యోగాంధ్ర కార్యక్రమంలో జ్యోతిప్రజ్వలన చేస్తున్న కలెక్టర్ టిఎస్ చేతన్



యోగా సనాలు చేస్తున్న కలెక్టర్



యోగాంధ్రలో పాల్గొన్న అధికారులు, ప్రజలు, ప్రజాప్రతినిధులు

## శ్రీరామరెడ్డి తాగునీటి పథకంకు అడ్డంకులు లేకుండా పనిచేయాలి

### - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం కలెక్టరేట్ జూన్ 10 ప్రభాతవార్త

శ్రీరామరెడ్డి తాగునీటి పథకంకు ఎలాంటి అడ్డంకులు లేకుండా పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ పేర్కొన్నారు. మంగళ వారం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో శ్రీరామరెడ్డి తాగునీటి పథకం అమలుకు సంబంధించి సంబంధిత కార్మికుల యూనియన్ నాయకులు, కాంట్రాక్టర్లు, ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులతో జిల్లా కలెక్టర్ సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శ్రీరామ రెడ్డి తాగునీటి పథకం నడిచేందుకు అవసరమైన సలహాలు, సూచనలు అందించాలన్నారు. కార్మికుల యూనియన్ నాయకులు దయచేసి పనికి వచ్చి తాగునీటి పథకంను పునఃప్రారంభం చేయాలన్నారు. కార్మికుల జీతం విడుదల చేయిస్తామని, జీతాలు చెల్లించేందుకు ప్రభుత్వం కూడా ప్రయత్నం చేస్తుందన్నారు. పథకం మాత్రం ఆగిపోకూడదని, అందుకు ఏం చేయాలో అది చేద్దామన్నారు. పిఎఫ్‌కు సంబంధించి వెంటనే ఏం పేమెంట్ చేయగలుగుతారో అది చేయాలని ఆదేశించారు. గతంలో అధికారులతో, కార్మికులతో ఏర్పాటు చేసిన కమిటీని మళ్లీ ప్రారంభించా లన్నారు. కార్మికులు చెప్పిన సలహాలు, సూచనలు విన్నామని, ఖచ్చితంగా వాటి అమలుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా కార్మికుల యూనియన్ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి నిధులు విడుదల చేసి జీతాలు చెల్లించాలని, పెండింగ్ పిఎఫ్ చెల్లించాలని కోరా రు. ఈ సమావేశంలో ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ సురేష్, ఇఇ మురళీధర్‌రావు, డిఇ, సిఐటి యు నాయకులు ఓబులు, సం బంధిత కార్మికులు, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

## అదనపు తరగతి గదులను ప్రారంభించిన కలెక్టర్ టిఎస్ చేతన్

లేపాక్షి, జూన్ 10 ప్రభాతవార్త

లేపాక్షిలోని జవహర్ నవోదయ విద్యాలయంలోని నాలుగు అదనపు తరగతి గదులను మంగళవారం జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ ప్రారంభించారు. ముందుగా విద్యార్థులు విద్యాల యంలోకి కలెక్టర్‌కు ఘన స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ గదులను ప్రారంభించారు. ఈ సందర్భ ంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి సేవాభావంతో సమాజంలోకి అడుగిడాలన్నారు. ఉన్నత ఆశయాలతో విద్యను అభ్యసించి సమాజ సేవకు సహకరించాలన్నారు. నవోదయ విద్యాలయంలో ఉన్నత చదువులు అందించడం జరుగుతుందన్నారు. ఉన్నతమైన చదువులు చదువుకొని మీ విజ్ఞానాన్ని దేశం కోసం వినియోగించాల్సిన అవసరం ఎంతైనా వుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాగరాజు, నవోదయ విద్యాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



అదనపు తరగతి గదులను ప్రారంభిస్తున్న కలెక్టర్ టిఎస్ చేతన్